RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 161 ISSUE NO : 161 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం,డిసెంబర్,17,2025 Wednesday,December,17,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## బీబీసీపై డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు

### దావా వేస్తానంటూ హెచ్చరిక!

**- బీబీసీపై దావా వేయనున్నట్లు ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్**
**- ఏఐ వాడి తన వ్యాఖ్యలను తప్పుగా ప్రసారం చేశారని తీవ్ర ఆరోపణ**
**- జనవరి 6 దాడిపై తాను మాట్లాడని మాటలను చెప్పినట్లు చూపారని ఆగ్రహం**

వాషింగ్టన్: ప్రఖ్యాత బ్రిటిష్ బ్రాడ్‌కాస్టర్ బీబీసీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి, తాను చెప్పని మాటలను తనకు ఆపాదిస్తూ బీబీసీ తప్పుడు కథనాన్ని ప్రసారం చేసిందని, దీనిపై దావా వేయనున్నట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో, హాంకాంగ్‌లో జైలుపాలైన మీడియా వ్యాపారి జిమ్మీ లైను విడుదల చేయాలని తాను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను వ్యక్తిగతంగా కోరినట్లు వెల్లడించారు.



## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలిపులి

**-పడిపోతున్న ఉష్ణోగ్రతలు**
**-మరో 3 రోజులు అప్రమత్తంగా ఉండాలి**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలుగు రాష్ట్రాలను చలిపులి వణికిస్తోంది. రాత్రి ఉష్ణోగ్ర తలు గణనీయంగా పడిపోవటంతో తెలంగాణలో గత పదేళ్ల వాతావరణ రికార్డులు బద్దలవుతున్నాయి. 28 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదు కావటంతో బాటు చలిగాలుల ధాటికి జనం నానా అవస్థలు పడుతున్నారు. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల ఈ పరిస్థితి నెలకొందని వాతావరణ శాఖ చెబుతోంది. రాబోయే మూడు రోజుల పాటు చలి ఇలాగే కొనసాగే అవకాశం ఉంది. అతిశీతల గాలులతో పాటు పొగమంచు పెరిగే అవకాశం ఉందంటూ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.



## ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

**600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన**


### తొలి వ్యక్తిగా ఘనత..!

ఢిల్లీ,: అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు. తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం.

## స్వయంగా కారు నడుపుతూ మోదీని మ్యూజియంకు తీసుకెళ్లిన జోర్డాన్ యువరాజు

**- జోర్డాన్‌లో రెండు రోజుల పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ**
**- మోదీకి విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన జోర్డాన్ యువరాజు**
**- ఇరు దేశాల మధ్య 5 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యంగా చర్చలు**
**- పర్యటన ముగియడంతో ఇథియోపియాకు బయల్దేరి వెళ్లిన ప్రధాని**
**- భారత ప్రధానికి అడిస్ అబాబాలో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు**

ఢిల్లీ,: భారత ప్రధాని నరేంద్ర మోదీ తన రెండు రోజుల జోర్డాన్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్నారు. మంగళవారం ఆయన తదుపరి విడత పర్యటనలో భాగంగా ఇథియోపియాకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా జోర్డాన్ యువరాజు అల్-హుస్సేన్ బిన్ అబ్దుల్లా-2 ప్రత్యేక గౌరవ సూచకంగా విమానాశ్రయానికి వచ్చి ప్రధాని మోదీకి స్వయంగా వీడ్కోలు పలికారు.





## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కింది..

### కేటీఆర్ అగ్రహం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని.. చంపేస్తాం అంటూ బెదిరిస్తున్నారని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సర్పంచులకు నిధులు ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలు కాదు.. రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఎమ్మెల్యేలు ఎవరు? అవి వాళ్ళ ఇంటి సొత్తు కాదు.. వాళ్ళు ఏమన్నా సొంత ఆస్తులు అమ్మి కడుతున్నారా అని ప్రశ్నించారు. ఖానాపూర్ నియోజకవర్గంలో ఇటీవల గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సత్కరించారు.



## సిర్పూర్ అడవుల్లో బయటపడ్డ మావోయిస్టుల స్థావరం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ) మండలంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పట్టుబడ్డారు. సోమవారం రాత్రి సిర్పూర్ అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో వారికి తారస పడిన 16 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారిం చడంతో మావోయిస్టులు వారిస్థావరాలనుమారుస్తున్నారు. ఈ నేపథ్య ంలో పోలీస్ నిఘా విభాగం సమాచారం అందిచండంతో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ పార్టీ పోలీసులు సిర్పూర్ (యూ) అడవుల్లో కూంబింగ్ నిర్వహించగా.. మావోయిస్టు స్థావరం కనిపెట్టారు.

**ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగా ణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్య లు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిం దే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశా నిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విష యాలు బయటకు వచ్చాయి. ఈ విష యంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రె డ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకుల పై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?



## యాదగిరిగుట్టలో ఘనంగా.. ధనుర్మాస వేడుకలు

**యాదగిరిగుట్ట ,తెలంగాణ దిశ : భక్తుల కొంగు బంగారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం ధనుర్మాస వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. మంగళవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు ఈ వేడుకలను నిర్వ హించనున్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీరంగనాథుని కొలుస్తూ నెల రోజుల పాటు నిర్వహించే పాశుర పఠనాలను ఆలయ అర్చకులు, పారాయణీ కులు ప్రత్యేకంగా జరిపిస్తారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 4.30 నుం చి 5 గంటల వరకు శ్రీస్వామి వారి ఆలయ ముఖ మండపంపై ఉత్తర భాగంలో ని హాల్‌లో గోదాదేవి అమ్మవారిని వేంచేపు చేసి తిరుప్పావై కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతోపాటు మార్గళి నివేదన వంటి వేడుకలు జరుగనున్నాయి.**
ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆలయ నిత్య కైంకర్యాల సమయాల్లో మార్పులు చేశారు. మంగళవారంనుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు వేకువజామున 3.30 గంటలకు ఆలయాన్ని తెరిచి స్వామివారిని మేల్కొలిపి సుప్రభాతం నిర్వహిస్తారు. అనంతరం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు తిరువారాధన, 4.30 నుంచి 5 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం జరిపిస్తారు. 5 నుంచి 6 గంటల వరకు నివేదన, చాత్మర, 6 నుంచి 7 గంటల వరకు నిజాభిషేకం, 7 నుంచి 7.45 గంటల వరకు సహస్రనామార్చన, ఉదయం 7.45 నుంచి స్వామివారి సర్వదర్శనాలు ప్రారంభిస్తారు.

**-వ్యాపారులకు సరియైన పునరావాసం కల్పించేంత వరకు ఎలాంటి పనులు చేపట్ట రాదు**
**-తాత్కాలిక నిర్మాణాలకు రెండు నెలల పాటు గడువు ఇచ్చిన హైకోర్టు**

**మంథని,తెలంగాణ దిశ :** మంథని మార్కెట్ వ్యాపారస్తులకు .హైకోర్టులో ఊరట లభించింది. తరలింపు, కూల్చివేత లు నిలిపి వేయాలని పిటిషన్. .దారులకు మార్కెట్ తరలింపు కోసం పలు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ తాత్కాలిక నిర్మాణాలు చేసేదాకా రెండు నెలల పాటు గడువు ఇస్తూ, నూతన మార్కెట్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత వారికే కేటాయింపు చేయాలన్న షరతులు విదిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## మంథని మార్కెట్ వ్యాపారస్తులకు హైకోర్టులో ఊరట

# హకీంపేట ఎయిర్ పోర్టులో ఏర్పాట్ల పరిశీలన

**- అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**- కలెక్టర్ మను చౌదరి**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16, (తెలంగాణ దిశ) :**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం ఈనెల 17న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట ఎయిర్ పోర్టును మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్రపతి ఈ నెల 17న సాయంత్రం 4.25 గంటలకు రానున్న నేపథ్యంలో ఎయిర్ పోర్టులో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రపతి హకీంపేట ఎయిర్ పోర్టుకు రానున్న నేపథ్యంలో కీసర ఆర్డీవో నోడల్ ఆఫీసర్ గా నియమించామని ఆయన ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యటన సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టులో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆధ్వర్యంలో మంచి మొక్కలు, ప్లాంటేషన్ చేయడంతో పాటు రాష్ట్రపతి వెళ్ళే సమయంలో రోడ్లకు ఇరువైపులా అందమైన మొక్కలను ఉంచాలని ఈ విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు విచ్చేసే రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులకు సీటింగ్, ఆతిథ్యం అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే ఎయిర్ పోర్టుతో పాటు ఆయా ప్రాంతాల్లో అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన మందులు, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి తెలిపారు. రాష్ట్రపతి హకీంపేట ఎయిర్ పోర్టు నుంచి బొల్లారం వెళ్ళే రహదారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుంతలను పూడ్చివేయడం,కొత్తగా రోడ్డు వేయడం చేయాలని ప్రయాణం ఇబ్బందులు లేకుండా జరిగేలా చర్యలు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు కలెక్టర్ సూచించారు. హకీంపేట ఎయిర్పోర్టుకు రాష్ట్రపతి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్ళేంత వరకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అందు కోసం ముందస్తుగా అవసరమైన సిబ్బందితో పాటు జనరేటర్లు కూడా అందుబాటులో ఉంచుకోవాలని విద్యుత్తు ఎస్ఈకి సూచించారు. అలాగే ఎయిర్ పోర్టులో అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ పర్యటనలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఓ సంయుక్త, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసమూర్తి, జిల్లా ఉద్యాన శాఖాధికారి శ్రీధర్, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి నూతన భవనం ఏర్పాటు చేయాలి



**కాప్రా, డిసెంబర్ 16, (తెలంగాణ దిశ) :**ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలించవద్దని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అదే విధంగా కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి, తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలి



**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 16, (తెలంగాణ దిశ) :**జమ్మిగడ్డ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం సాధన సమితి ప్రతినిధులు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి కమిషనర్, మేయర్‌లకు వినతి పత్రాలు అందజేశారు. జమ్మిగడ్డ ప్రాంతం పలు డివిజన్లలో విభజించబడటం వల్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. జమ్మిగడ్డలోని అన్ని కాలనీలను కలిపి ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు.

# క్రీస్తు ప్రవచన మార్గంలో ప్రేమను పెంచుదాం

**- యాభై చర్చిలకు రూ.15 లక్షల పంపిణీ : పట్నం మహేందర్ రెడ్డి**




క్రీస్తు ప్రవచన మార్గంలో ప్రేమ ను పెంచుతూ భారత రాజ్యాంగంలోని లౌకిక తత్వాన్ని పెంపొందించు దామిని శాసనమండలిలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలో క్రిస్మస్ పండుగ వేడుకలను ప్రారంభించారు. మేడ్చల్ లోని జెవియర్ గార్డెన్ లో నిర్వహించిన యునైటెడ్ క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాభై చర్చిలకు 30 వేల చొప్పున రూ. 15 లక్షల నిధులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రెండు వేల మంది క్రైస్తవులకు క్రిస్మస్ సందర్భంగా ఇచ్చిన సామూహిక విందులో పాల్గొని సహ పంక్తి భోజనం చేశారు. క్రైస్తవులు క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం క్రైస్తవులకు, మైనారిటీల ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలకు అవకాశం కల్పించిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. క్రీస్తు ప్రవచన మార్గంలో ప్రేమ, శాంతి సందేశం అందరూ అలవర్చుకోవాలని కోరారు. కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మాజీ చైర్మన్ సత్యనారాయణ, ఆర్టీఓ సభ్యులు జైపాల్ రెడ్డి, హజ్ కమిటీ సభ్యులు ముజీబ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి, అల్వాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, తుంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి రిజిస్టర్లు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని విధులు బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియలో భాగంగా పనులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# జవహర్ నగర్ సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ను కోరిన వజ్రేష్ యాదవ్**



**జవహర్ నగర్, డిసెంబర్ 16, (తెలంగాణ దిశ) :**జవహర్ నగర్ సమస్యలను పరిష్కరించారని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ వాసులు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి పత్రం సమర్పించారు. జవహర్ నగర్ మినీ భారతదేశంగా పిలవబడుతుందన్నారు ఇక్కడ సుమారు 200 కాలనీరు విస్తరించాయని దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఇక్కడ గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్నారని తెలిపారు. అయితే పాత ఇండ్ల స్థానంలో ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లేదా పాత ఇంటి స్థానంలో పక్కా ఇంటి నిర్మాణం చేపట్టడానికి కూడా అనుమతులు మంజూరు చేయాడం లేదన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన 58, 59 జీఓ ద్వారా వచ్చిన పట్టాలు ఇప్పుడు నూతనంగా ఇండ్లు పట్టుకోవడానికి అనుమతులు ఇవ్వక పోవడంతో ఏం చేయాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా ఇంకా మిగిలిన ఖాళీ స్థలాల అంశం న్యాయస్థానంలో ఉండడంతో అక్కడ చేపట్టాల్సిన ఓపెన్ జిమ్, సమీకృత మార్కెట్ నిర్మాణం, క్రీడా ప్రాంగణం లాంటివి పెండింగ్‌లో ఉండడంతో పనులు జరగకపోవడం వల్ల ఖాళీ స్థలాలను కొందరు ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని వివరించారు. వీటిని దృష్టిలో సంబంధించిన పరిష్కారం తక్షణమే చూపి భూములను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16, (తెలంగాణ దిశ)**దేశంలోని హెచ్ఎంటి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హైదరాబాద్ హెచ్ఎంటి యూనియన్ ప్రెసిడెంట్ కూన శ్రీశైలంగౌడ్ కూన శ్రీశైలం గౌడ్ కోలారు. మంగళవారం హైదరాబాద్ హెచ్ఎంటి జిటిఎం షహీన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో మర్యాద పూర్వకంగా కలిసి కార్మికుల సమస్యల పట్ల చర్చించారు. అనంతరం గత వారం లోక్ సభ సభ్యులు మల్లు రవి, ఈటెల రాజేందర్ లతో కలిసి కేంద్ర మంత్రి కుమార స్వామితో దేశంలోని అన్ని హెచ్ఎంటి కార్మికుల రివైవల్, రిటైర్డ్, ఆన్ రోల్ ఎంప్లాయిస్ బకాయిల గురించి చర్చించిన విషయాన్ని వర్కింగ్ కమిటీ మీటింగ్ లో శ్రీశైలంగౌడ్ గుర్తు చేశారు. అనంతరం హెచ్ఎంటి ఎంప్లాయిస్ ప్లాట్స్ గురించి అతి త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ జీ, జాయింట్ సెక్రెటరీ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు, కోశాధికారి శ్రీహరితో పాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ అభివృద్ధికి మరింత కృషి

**- కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నేత నెమలి అనిల్ కుమార్**





**మల్లాపూర్, డిసెంబర్ 16, (తెలంగాణ దిశ) :**మల్లాపూర్ డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి భవాని నగర్ కమాన్ వరకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో సుమారు రూ. 52 లక్షలతో మంజూరైనా సీసీ రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద ఉన్న కృతజ్ఞత భావంతో స్థానికులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మల్లాపూర్, భవని నగర్ కాలనీ, పఠాన్ బస్తి పరిసర ప్రాంత ప్రజలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిజి. సుదర్శన్, దంతూరి రాజు, కప్పర సాయిగౌడ్, తాంద్ర శ్రీకాంత్ రెడ్డి, కోయలకొండ రాజేష్, కోయగూర బాలరాజ్, ప్రభాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, ఎస్ వి. కిట్టు, ఫసుద్దిన్, జానీ భాయ్, పర్వతాలు,వి. శ్రీనివాస్, మహేష్ నాయక్, రుపేందర్ రెడ్డి, ఫిరోజ్, రవి, యాది, జయంత్ గౌడ్, వంగవీటి రింకు, వినేష్ యాదవ్, వంశీ, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జమీలా బేగం, నిర్మల రెడ్డి, శైలజ గౌడ్, ఇష్రాత్ భానో, ఇంతియాజ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జీ రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 16, (తెలంగాణ దిశ) :** కొండాపూర్ మసీదు బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బి. రవికుమార్ యాదవ్ సమక్షంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరికి ఇది మంచి అవకాశమని అన్నారు. పోటీ చేయాలనుకునే వారు రేపటి నుండే ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నించాలని కోరారు. పోటీ నిలిచే ప్రతి ఒక్కరికీ పార్టీ నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. నియోజకవర్గంలో కొత్త ఓటర్లపై దృష్టి, బోగస్ ఓట్లను తొలగించడం, 21 వ తారీకు లోపు డివిజన్ల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని పార్టీ పరమైన బూత్ అధ్యక్షుల నియామకాలు పూర్తి చేయాలని సూచించారు. బూత్ ల వారిగా రోజు ప్రజలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ అదే విధంగా వారి సమస్యలను గుర్తించి, నాయకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్ల లో శంకుస్థాపన రాళ్ళను వేసి పనులు పూర్తి కానీ వాటిని గుర్తించి ప్రభుత్వాన్ని, అధికార పార్టీ నాయకులను ప్రశ్నిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులను పార్టీలోకి ఆహ్వానించి చేరికలను ముమ్మరం చేయాలన్నారు. మొన్నటి వరకు బి..ఆర్.ఎస్ లో ఉన్న నాయకులే ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారని ప్రజలకు అర్థం అయ్యే విధంగా వివరించాలన్నారు, శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగర వేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కలసికట్టుగా నిబద్ధతతో పనిచేసి కొత్త గా ఏర్పడిన 24 డివిజన్ల లో గెలుపునకు బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అమెరికాకు చెక్..

జీఎస్టీ శ్లాబుల్లో మార్పులతో కోట్ల మంది భారతీయుల రోజువారీ ఆర్థిక భారం కొంత తగ్గనుంది.నిత్యావసరాలైన పాలు, బ్రెడ్ వంటి వాటితోపాటు జీవిత బీమా, ఆరోగ్య బీమా, ప్రాణాధార ఔషధాలు లాంటి వాటిపై పన్నును పూర్తిగా తొలగించారు.చిన్న కార్లు, టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్ల మీద పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతుంది. ఇతర సాధారణ వస్తువులైన హెయిర్ ఆయిల్, సబ్బు, షాంపూ వంటి వాటిపై 12 లేదా 18 శాతానికి బదులుగా 5 శాతం పన్ను మాత్రమే ఉంటుంది.వస్తు సేవల పన్నుల శ్లాబుల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల ప్రారంభంలో ప్రకటించారు.దీని వల్ల పన్నుల విధానం సరళీకృతంగా మారుతుందని...ఇంటి ఖర్చులు తగ్గుతాయని భావిస్తున్నారు.విజయ దశమి పండుగ సందర్భంగా ప్రజలు కొత్త కార్లు, దుస్తులు కొనుగోలు చేస్తారు. ఇలాంటి సమయంలో జీఎస్టీ రేట్లు తగ్గించడం పండగ సీజన్‌లో కొత్త వస్తువుల కొనుగోలుకు ఉత్సాహాన్ని ఇస్తుందని భావిస్తున్నారు.పన్ను తగ్గింపు వల్ల వినియోగ వస్తువులైన ప్యాకేజ్డ్ ఫుడ్, దుస్తుల అమ్మకాలు ఈ నాలుగు నెలల్లో పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.అమెరికా విధించిన 50శాతం సుంకాల ప్రభావాన్ని జీఎస్టీ సవరణ తగ్గించవచ్చు.ప్రజలకు డబ్బు మిగలడం వల్ల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందని ప్రభుత్వం భావిస్తోంది.ఈ ఏడాది బడ్జెట్‌లో ఆదాయపు పన్ను శ్లాబులను మార్చడం ద్వారా రాయితీలు, రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించడం, తాజాగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ కోతలు కొనుగోళ్లు పెరగడానికి సానుకూలంగా ఉన్నాయి.రిలయన్స్, హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్, మహీంద్రా అండ్ మహీంద్రా లాంటి సంస్థలు పన్నుల తగ్గింపు లాభాన్ని వినియోగదారులకు అందించడం ద్వారా అమ్మకాల్ని పెంచుకుంటున్నాయి.ఆగస్టులో ప్రధాని మోదీ ప్రకటన తర్వాత కార్ల తయారీ సంస్థలు ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో కార్ల కంపెనీల షేర్లు 6-17 శాతం పెరిగాయి.జీఎస్టీ సవరణల తర్వాత కార్ల గురించి అడిగే వారి సంఖ్య పెరిగిందని డీలర్లు చెబుతున్నారు.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అమ్మకాలు 30 నుంచి 40శాతం పెరుగుతాయని భావిస్తున్నట్లు ముంబయిలోని హీరో మోటోకార్ప్ షోరూమ్ డీలర్ ఒకరు చెప్పారు.”ధరలు తగ్గడంతో తొలిసారి బైక్ కొంటున్న వారి నుంచి ఎంక్వైరీలు ఎక్కువగా వస్తున్నాయి” అని హీరో మోటోకార్ప్ సంస్థ ఇండియా చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అశుతోష్ వర్మ వివరించారు.ఇప్పటి వరకు ఇలాంటి పరిస్థితి “తక్కువ ధర మోడళ్ల” విషయంలోనే ఉండేదని ఆయన అన్నారు.తాను ఈ ఏడాది 200సీసీ బైక్ కొనాలని భావిస్తున్నట్లు విశాల్ పవార్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చెప్పారు.”పండుగ డిస్కౌంట్లు, పన్నుల కోత వల్ల ఏదైనా కొనడానికి ఇదే మంచి సమయం. ఈ దసరా పండగ సందర్భంగా నేను బైక్ కొంటున్నాను” అని ఆయన అన్నారు.ఇకపై తమ ఉత్పత్తుల కొనుగోళ్లు పెరుగుతాయని వినియోగ వస్తువుల తయారీ సంస్థలు కూడా ఆశాభావంతో ఉన్నాయి.పన్ను తగ్గింపుతో పాటు దేశావ్యాప్తంగా ఈ ఏడాది పంటలు బాగా పండటంతో ఎయిర్ కండీషనర్ల వంటి వస్తువుల మార్కెట్ మెట్రో నగరాలను దాటి విస్తరిస్తుందని భావిస్తున్నట్లు గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన సవ్యసాచి గుప్తా చెప్పారు.అయితే జీఎస్టీ తగ్గించడం వల్ల గోద్రెజ్ లాంటి కంపెనీలు డిమాండ్ ఏ మేరకు ఉంటుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో ధరల తగ్గింపుకు సంబంధించిన లేబుల్స్ ముద్రించడంలో బిజీగా మారాయి.మేం పాత, కొత్త ధరలను పక్క పక్కనే ముద్రిస్తున్నాం. దాని వల్ల వినియోగదారుడికి ధర ఎంత తగ్గిందో తెలుస్తుంది” అని సవ్యసాచి గుప్తా బీబీసీకి చెప్పారు.చిన్న బ్రాండ్లు, దుకాణదారులు తగ్గిన పన్నులకు అనుగుణంగా ధరల్ని సవరించే పని పూర్తి స్థాయిలో చేపట్టలేదు.వారి వద్ద తగినంత సమయం, వర్కర్లు లేకపోవడంతో తగ్గిన ధరలతో ప్యాకింగ్ చేయడం కష్టంగా మారింది.ముంబయిలోని ప్రఖ్యాత క్రాఫోర్డ్ మార్కెట్ నగరంలో అతి పెద్ద హోల్‌సేల్ రిటైల్ మార్కెట్.ఇక్కడ సుగంధ ద్రవ్యాల నుంచి గుండీల వరకు అన్నీ అమ్ముతారు.జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల గురించి ఈ మార్కెట్‌లో కొద్ది మంది దుకాణదారులకు మాత్రమే అవగాహన ఉంది.అవగాహన ఉన్న వారిలోనూ అయోమయం కనిపిస్తోంది.తాను హోల్‌సేల్‌గా కొనుగోలు చేసిన వస్తువుల ధరల్ని సవరించిన శ్లాబులకు అనుకుణంగా ఎలా మార్చాలనే దాని గురించి సరఫరాదారులతో చర్చిస్తున్నట్లు టపాసుల దుకాణం నిర్వహిస్తున్న షేక్ రెహమాన్ చెప్పారు.ఆయన దుకాణానికి పక్కనే ఉన్న బ్రైడల్ షోరూమ్‌లో నిరాశ కనిపిస్తోంది.ప్రభుత్వం రెండున్నర వేల రూపాయల కంటే తక్కువ ఉన్న దుస్తులపై జీఎస్టీ తగ్గించింది. అంత కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై జీఎస్టీ 18శాతంగా ఉంది.పెళ్లికి ధరించే దుస్తుల ధరలు రెండున్నర వేల రూపాయల కంటే ఎక్కువే ఉంటాయి. దీంతో నరేష్‌కు చెందిన బ్రైడల్ షోరూమ్‌లో దుస్తులు కొంటే 18శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది.దీని ప్రభావం సరఫరా వ్యవస్థలతో పాటు డిజైనర్లు, చేనేత కళాకారులు, రిటైలర్లు, కస్టమర్లపై పడుతుంది.”భారతీయులు పెళ్లికి ధరించే దుస్తుల మీద భారీగా ఖర్చు పెడతారు. పెళ్లిళ్ల సీజన్ త్వరలో ప్రారంభం కానుంది. అయితే పన్నుల పెరుగుదల వల్ల ఈ ఏడాది కొనుగోళ్లు కాస్త మందగించవచ్చు” అని నరేష్ చెప్పారు అయితే జీఎస్టీ తగ్గింపు ప్రభావం విస్తృత స్థాయిలో సానుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు.”జీఎస్టీ తగ్గించడం వల్ల మధ్య తరగతి ప్రజల నెలవారీ ఖర్చులో మూడోవంతు ప్రయోజనం కలుగుతుంది. దీని వల్ల వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది” అని క్రిసిల్ రేటింగ్ ఏజెన్సీ చెబుతోంది.జీఎస్టీ సవరణ ప్రభావం “తయారీ సంస్థలు ధరల తగ్గింపును ఏ మేరకు వినియోగదారులకు అందిస్తాయి” అనే దానిపై ఉంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ ఒక నివేదికలో తెలిపింది. దీని ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే ఆర్థిక సంవత్సరంపైనా ఉంటుందని అంచనా వేసింది.వస్తు సేవల పన్ను శ్లాబుల్లో మార్పుల వల్ల ఏడాదికి వేల కోట్ల రూపాయల ఆదాయం నష్టపోతామని ప్రభుత్వం అంచనా వేసింది.అయితే మూడీస్ లాంటి రేటింగ్ ఏజెన్సీస్ మాత్రం ప్రభుత్వ అంచనాల కంటే ఎక్కువే ఉండవచ్చని భావిస్తున్నాయి. రానున్న సంవత్స రాల్లో ఖజానాపై భారం ఇంకా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నాయి. గతేడాది 20శాతం పెరుగుదలతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో కేంద్ర ప్రభుత్వ పన్ను వసూళ్లు స్వల్పంగా పెరిగాయి. అయితే ఖర్చుల పెరుగుదల 20 శాతం కంటే ఎక్కువగా ఉందిఆర్థిక లోటు నియంత్రణ, ఆదాయ వ్యయాల మధ్య అంతరం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల నిర్మాణంలో వేగానికి రానున్న రోజుల్లో బ్రేకులు వేయాల్సి రావచ్చు.

# సర్పంచ్ అభ్యర్థి న్యాయ పోరాటం

**యాదాద్రి భువనగిరిజిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16, (తెలంగాణ దిశ)** :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామమైన వాసాలమర్రి లో ఓటు చోరీ తీవ్ర కలకలం రేపుతుంది. ఈ గ్రామంలో తొలి దశలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పలుగుల ఉమా రాణికి, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి సమానంగా ఓట్లు వచ్చాయి. అయితే పోలైన ఓట్లకు బ్యాలెట్ బాక్స్ లో ఉన్న ఓట్లకు లెక్క తేడా రావడంతో బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే అధికారులు మాత్రం సదరు అభ్యర్థి అభ్యంతరాన్ని పరిగణన లోకి తీసుకోకుండా బ్యాలెట్ బాక్స్ లో ఉన్న ఓట్లను లెక్కించారు. ఇందులో ఇరువురికి సమానంగా ఓట్లు రావడంతో లాటరీ పద్ధతిలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించినట్లు ప్రకటించారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీకి పాల్పడిందని బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఉమారాణి ఆరోపిస్తున్నారు. అయితే ఎన్నికలు పూర్తయిన మరుసటి రోజు మిస్సయిన బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రం వద్ద లభ్యమవడంతో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఆరోపణలకు బలం చేకూరింది. దీంతో మిస్సయిన బ్యాలెట్ పేపర్ లభ్యం కావడంతో ఆ బ్యాలెట్ పేపర్తో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఉమారాణి న్యాయపోరాటానికి దిగారు. ఈ విషయంపై మంగళవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి ఎన్నికల్లో జరిగిన అక్రమాలు, ఓట్ల లెక్కింపులో అవకతవకలు, నియమావళి ఉల్లంఘనలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రజల తీర్పును పక్కనపెట్టి ఫలితాన్ని ప్రకటించి తమకు అన్యాయంచేశారని కేటీఆర్ ఎదుట బాధిత అభ్యర్థి గోడు వెళ్ళబోసుకున్నారు. ఈ విషయాలను విన్న కేటీఆర్.. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పలుగుల ఉమారానికి న్యాయం జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ అన్యాయంపై పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ ఉమారాణికి పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలిచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయస్థానాలపై గౌరవంనమ్మకం ఉందని, ఉమారాణికి న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. ఈ విషయంలో ఉమారాణికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.




# తైక్వాండో పోటీలలో షైనీ స్కాలర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ






**అబిడ్స్, డిసెంబర్ 16, తెలంగాణ దిశ):** యూసుప్ గూడ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన తైక్వాండో జాతీయ చాంపియన్ షిప్ పోటీల్లో మెహిదీపట్నంకు చెందిన షైనీ స్కాలర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. పోటీల్లో అంబర్ పేటకు చెందిన యూనిసన్ ఇంటర్నేషనల్ స్కూల్, ఫినిక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు పాల్గొనగా షైనీ స్కాలర్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి సౌత్ వెస్ట్ జోన్ అదనపు డీసీపీ కృష్ణ గౌడ్ విచ్చేసి విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. విద్యార్థులతో పాటు కోచ్ హష్మత్ అలీఖాన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్-ముఖాక్ అహ్మద్, ప్రిన్సిపల్ షాహియా సుల్తాన, ఉపాధ్యాయులు శ్రీ గౌరి శ్రీ,అస్మత, సరస్వతి శర్మ, సుధాకర్, విజయ మోహన్, మంథా మహేష్, రవీంద్ర, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాంస్కృతిక సమ్మిళితతత్వానికి చిహ్నం శబరిమల



ఏటా జరిగే శబరిమల యాత్ర.. భక్తికి, క్రమశిక్షణకు, సహోదర త్వానికి ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలంగా గుర్తింపు పొందినది. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు 70వ వార్షికోత్సవం (ప్లాటినం జూబిలీ) సందర్భాన్ని పురస్కరించుకుని ‘అంతర్జాతీయ అయ్యప్ప సంగమం’ నిర్వహించాలని, తద్వారా విశ్వజనీన విజ్ఞాపనకు, కేరళ లౌకిక వారసత్వాన్ని బలోపేతం చేసేందుకు పూనుకోవాలని నిర్ణయించారు.

శబరిమల కేవలం ఒక దేవళం కాదు. కేరళ రాష్ట్ర సామాజిక సాంస్కృతిక సమ్మిళిత తత్వానికి చిహ్నం. వారాల తరబడి దీక్షబూని స్వయం క్రమశిక్షణకు కట్టుబడి సమత్వ భావన, సమిష్టి ఆధ్యాత్మిక చింతనతో కులమతాలకు అతీతంగా లక్షలాది మంది యాత్రికులు ఈ పవిత్ర శిఖరాన్ని అధిరోహించడానికి వస్తుంటారు. అయ్యప్పస్వామి ముస్లిం సహచరుడు వావర్ నాడా ను మార్గం మధ్యలో కొలుచుకుంటారు. తద్వారా మతాతీత సామరస్యాన్ని చాటుకుంటారు. మార్గం మధ్యలోనే చారిత్రక ప్రాధాన్యత కలిగిన అర్థంకళ్ చర్చిని కూడా సందర్శిస్తారు.

శబరిమల దేవళంలో నిత్యం ‘హరివరాసనమ్’ అన్న భక్తి గీతం వినిపిస్తూ ఉంటుంది. ఇది కూడా సమత్వానికి ప్రతీకయే. ఈ పాటను స్వరపరిచింది ఫక్తు నాస్తికవాది, కమ్యూనిస్టు అయిన జి. దేవరాజన్. ఈ పాట పాడింది జన్మత: క్రైస్తవుడయిన అత్యద్భుత గాయకుడు కె.జె. ఏసుదాసు. ఇవన్నీ శబరిమల ఆలయానికి ఉన్న లౌకిక, సామరస్య, సమ్మిళిత వారసత్వాన్ని ఎత్తిచూపుతాయి. భక్తిని మతంతో ముడిపెట్టని దేవాలయం శబరిమల.ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు చిరకాలంగా కొనసాగుతూ వస్తున్న ఈ లౌకిక సంప్రదాయాన్ని పునరుద్ధాటిస్తూ రజతోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది. శబరిమల ఆలయంలో ‘తత్వమసి’ అన్న సూక్తం చెక్కబడి ఉంటుంది. దీని అర్థం నువ్వే నేను అని. ఎవరూ పరాయి కాదన్న భావనకు శబరిమల సంకేతం. కానీ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు దేవస్థానం బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని వ్యకిరేకిస్తున్నాయి. మతతత్వ శక్తులు ఆధిపత్యం వహిస్తున్న ‘శబరిమల కర్మ సమితి’ సెప్టెంబర్ 22న పంజలంలో ‘విశ్వాస సంగమం’ పేరిట ఒక కార్యక్రమం నిర్వహించాలని భావించింది. చారిత్రకంగా ఒక ఐక్యతా కేంద్రంగా విలసిల్లుతున్న శబరిమలలో మతతత్వ ధోరణులను చొప్పించేందుకు చేస్తున్న ప్రయత్నమే ఇది.భక్తులకు, మతతత్వ శక్తులకు మధ్య ఉన్న భేదాన్ని గుర్తించాల్సిన తరుణమిది. భక్తులు క్రమశిక్షణతో నైతిక బలాన్ని సమానత్వ, సహోదర స్వభావాన్ని ఆశిస్తారు. మతతత్వ శక్తులు మత విశ్వాసాలను సంకుచిత రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటాయి. మత విశ్వాసులు సదా సంస్కరణలు, ప్రగతిశీల భావాల వైపే నిలవడం కేరళ చరిత్ర. శ్రీనారాయణ గురు, అయ్యంకాళి వంటి సంస్కర్తలు సమాజంలో మత సంప్రదాయాల్లో సంస్కరణలు తీసుకురావడానికి పోరాటం చేశారు. ఆ పోరాటాలు సమానత్వం, సామాజిక మార్పు, విముక్తి కోసం ఉద్దేశించినవే. ‘అంతర్జాతీయ అయ్యప్ప సంగమం’ కూడా ఆ సంస్కరణవాద సంప్రదాయాలను ముందుకు తీసుకుపోవాలి. శబరిమల సంతరించుకున్న లౌకిక లక్షణాలు, శతాబ్దాల తరబడి సాగిన చర్చోప చర్చలు సంస్కరణలు, పోరాటాల ఫలితమే. ఈ సంస్కరణలు సమాజం నుండి ఉద్భవించినవే. కులాధిపత్యం, మతతత్వ ధోరణులు బలహీన పడాలంటే ఇలాంటి సంస్కరణలు అవసరం, ఆవశ్యకం అని వామపక్షాల నిశ్చితాభిప్రాయం. అందుకే సంగమం పేరిట మతతత్వ ధోరణులను వ్యాప్తి చేసే వైఖరులను నిలవరించాలి. బిజెపి దాని అనుబంధ సంస్థలు శబరిమలను రాజకీయ లబ్ధి కోసం సాధనంగా వాడుకోవాలని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నాయి. సంస్కరణలను మత విశ్వాసం మీద దాడిగా చిత్రీకరించి ప్రచారం చెయ్యడానికి తెగబడ్డాయి. శబరిమల మతతత్వ శక్తులకు ఎన్నడూ నెలవు కాదు. వివిధ కుల మతాలకు చెందిన వారిని అందరినీ కలుపుకునే సంప్రదాయం శబరిమల ఆలయానిది. ఏకపక్ష ధోరణులు, కథనాలను తిరస్కరిస్తూ వచ్చిన చరిత్ర ఈ ఆలయానిది.

మతాన్ని విమర్శించే సిపిఐ(యం) పార్టీ దేవస్థానం బోర్డు నిర్ణయాలలో అనవసరంగా జోక్యం చేసుకుంటోందన్న ప్రచారాన్ని మతతత్వ శక్తులు లంకించుకున్నాయి. కమ్యూనిస్టులు సమాజంలోని ప్రతి అంశాన్ని మెరుగైన భవిష్యత్ కోసం అన్ని కోణాల నుండి తులనాత్మకంగా అధ్యయనం చేస్తారు. మతాన్ని కూడా సమాజంలో అంతర్భాగంగానే పరిగణిస్తారు. మతం అనేది అణచివేతకు గురైన జీవి నిట్టూర్పు. అది ప్రజల పాలిట మత్తు మందు అంటాడు మార్క్స్. అణగారిన ప్రజానీకం తమ కష్టనష్టాలను మరిచిపోయేందుకు మతాన్ని ఆశ్రయిస్తారన్నది మార్క్స్ భావన.

బాధలను, గాయాలను మరిచిపోవడానికి వైద్యులు ఇచ్చే మత్తు మందు వంటిదే మతం. అంతర్జాతీయ అయ్యప్ప సంగమం శబరిమల అభివృద్ధి ప్రాజెక్టులు, విమానాశ్రయ నిర్మాణం వంటి అనేక అంశాలు చర్చించే వేదిక. కేరళ ప్రజాక్షేత్రంలో మతతత్వ, విచ్ఛిన్న శక్తులకు తావు లేదని స్పష్టం చేసే రాజకీయ ప్రకటన. లౌకికతత్వం అనేది రాజ్యాంగ అమూర్త భావనకాదని, కేరళ యాత్రా సంప్రదాయాలలో అంతర్భాగంగా కొనసాగతున్న సజీవ కార్యాచరణ అని విస్పష్టంగా తెలియచెప్పే వేదిక.

# బార్ల వైపు చూడని జనం..!

గుంటూరు, : ఆంధ్రప్రదేశ్ లో కొత్త బార్ల పాలసీకి స్పందన కొరవడింది. ఆశించిన రీతిలో దరఖాస్తులు అందకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. లైసెన్సు ఫీజు భారీగా తగ్గించినప్పటికీ దరఖాస్తుదారులు ముందుకు రాకపోవడానికి కారణాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. నిజానికి ఏపీలో బార్ల లైసెన్స్ ల కోసం ఎప్పుడూ ఎగబడతారు. బార్లకు సమయం కూడా ప్రభుత్వం పెంచడంతో గిరాకీ పెరిగే అవకాశముంది. అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశాలున్నాయి. అయినా సరే ఎందుకో గాని ఈసారి బార్ల లైసెన్సుల కోసం దరఖాస్తులు అతి తక్కువ రావడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులు కింది స్థాయి అధికారులతో మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 840బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈరో జుతో దరఖాస్తు గడువు ముగియనుంది. అయితే ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులుకేవలం తొంభయి మాత్రమేనని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇంత తక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ వేయడం కూడా కష్టమేనని ఎక్సైజ్ శాఖ అధికా రులు భావిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఎక్కువ మంది ఉత్సాహం చూపడానికి గల కారణాలను అన్వేషించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు. నిజంగా ఇది ఆశ్చర్యానికి గురి చేస్తుందంటున్నారు. దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ ఎమ్మెల్యే లవత్తిడి కూడా కొంత ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. అదే సమయంలో ఎనిమిది జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం తో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళనలో ఉన్నారు. అనంతపురం, కోనసీమ, అనకాపల్లి,తూర్పు గోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గుంటూరు, ప్రకాశం, విజయవాడ వంటి ప్రాంతాల్లోనూ తక్కువ దరఖాస్తులు వచ్చా యంటున్నారు. అయితే బెల్ట్ షాపులు పెరిగిపోవడంతో పాటు వైన్ షాపులనే మినీ బార్లుగా మలచి వ్యాపారాలను నిర్వహిస్తుండటంతో తాము బార్లకు లైసెన్సు ఫీజు చెల్లించి అనుమతులు పొందినా గిరాకీ రావడం కష్టమేనని భావించి వెనక్కు తగ్గి ఉంటారని అనుమానిస్తున్నా రు. మరొకవైపు వ్యాపారులు సిండికేట్ అయ్యారన్న సందేహాలు కూడా ఉన్నాయి.ఎక్సైజ్ శాఖ తీసుకువచ్చిన కొత్త విధానం తమకు అనుకూల ంగా లేదనీ.. దానివల్ల తమకు గిట్టుబాటు కాదని వ్యాపారులు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అదనపు ఏఆర్ఈటీ 15 శాతాన్ని తొలగించకపోవడం కూడా వ్యాపారు లు లైసెన్స్‌లకు అప్లై చేసుకోకపోవడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికే ఏపీలోమద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకునేం దుకు ఇటీవలె ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.

# ప్రొటీన్ లోపం ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలుసా..?



ప్రొటీన్ అనేది అత్యంత ముఖ్యమైన స్థూల పోషకం. ప్రొటీన్ కేవలం కండరాల నిర్మాణానికి మాత్రమే తోడ్పడదు.

శరీరంలోని ప్రతి కణం, కణజాలం, అవయవాల పనితీరుకు అవసరం. హార్మోన్లు, ఎంజైమ్‌లు, రోగనిరోధక కణాలు, రవాణా ప్రొటీన్ల ఉత్పత్తిలో ప్రొటీన్ కీలకపాత్ర పోషిస్తుంది. రోజువారీ ఆహారంలో మనం తగినంత ప్రొటీన్ తీసుకోనప్పుడు మన శరీరం వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**కండరాల బలహీనత:** ఈ కండరాల బలహీనత అనేది ప్రొటీన్ లోపానికి అత్యంత స్పష్టమైన సంకేతం. శరీరానికి తగినంత ప్రొటీన్ అందనప్పుడు అది తన కండర కణజాలాలను విచ్ఛిన్నం చేసి అవసరమైన అమైనోఆమ్లాలను పొందుతుంది. దీనివల్ల కండరాల బలం తగ్గి.. బలహీనత, అలసట, రోజువారీ పనులు చేయడంలో ఇబ్బంది లాంటి సమస్యలు కలుగుతాయి. వ్యాయామం చేసినా కండరాలు పెరగకపోవడాన్ని, క్షీణించడాన్ని గమనించవచ్చు.

**రోగనిరోధక వ్యవస్థ బలహీనం:**

మన రోగనిరోధక వ్యవస్థలోని కణాలు, ముఖ్యంగా యాంటీబాడీస్ ప్రొటీన్‌తో తయారవుతాయి. కాబట్టి ప్రొటీన్ లోపం రోగనిరోధక శక్తిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దానివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ తదితర వ్యాధులకు గురవుతుంది. కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టడం, తరచుగా అనారోగ్యాల బారిన పడటం లాంటివి సంభవిస్తాయి.

**జుట్టు సమస్యలు:**

జుట్టు ప్రధానంగా ప్రొటీన్ (కెరాటిన్) తో తయా రవుతుంది. ప్రొటీన్ లోపంవల్ల జుట్టు సన్నబడటం, పొడిబారడం, బలహీనపడటం,విపరీతంగా రాలిపోవడంలాంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు జుట్టు రంగు కూడా మారపోయే అవకాశం ఉంది.

**చర్మ సమస్యలు:** ప్రొటీన్ లోపం చర్మ సమస్యలకు కూడా దారి తీస్తుంది. కొల్లాజెన్, ఎలాస్టిన్ అనే ప్రొటీన్లు చర్మం స్థితిస్థాపకతకు, ఆరోగ్యానికి అవసరం. ఈ కొల్లాజెన్, ఎలాస్టిన్ లోపంతో చర్మ సంబంధ సమస్యలు వస్తాయి. చర్మం పొడిగా, పొలుసులుగా మారుతుంది. అదేవిధంగా చర్మంపై పగుళ్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

**గోర్లు పెలుసుబారడం:** చేతుల, కాళ్ల గోర్ల ఆరోగ్యానికి కూడా ప్రొటీన్ దోహదపడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల గోర్లు పెలుసుగామారడం, సులభంగా విరిగిపోవడం, గోర్లపై గీతలు ఏర్పడటం లాంటి సమస్యలు వస్తాయి.

**ఎడీమా (వాపు):** ఎడీమా శరీరంలో ద్రవ సమతుల్యత లోపంవల్ల వస్తుంది. ప్రొటీన్‌లు రక్తంలో ప్లాస్మా ఆంకోటిక్ పీడనాన్ని నిర్వహించడంలో సాయపడతాయి. ఈ పీడనం రక్తనాళాల నుంచి కణజాలంలో కి ద్రవం లీక్ అవ్వకుండా నిరోధిస్తుంది. ప్రొటీన్ లోపంవల్ల ఈ పీడనం తగ్గుతుంది. ఫలితంగా ద్రవం కణజాలాలలో పేరుకుపోయి కాళ్లు, చీలమండలు, పాదాలు, చేతుల్లో వాపు వస్తుంది.

**బలహీన ఎముకలు:** ప్రొటీన్ ఎముకల ఆరోగ్యంలో కూడా కీలకపాత్ర పోషిస్తుంది. ఇది కాల్షియం శోషణ, ఎముకల సాంద్రతకు సాయపడుతుంది. తగినంత ప్రొటీన్ లేకపోతే ఎముకలు బలహీనపడి వాటిలో పగుళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది.

**బరువు పెరగడం:** ప్రొటీన్ శరీరానికి సంతృప్తిని పెంచుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. ప్రొటీన్ తక్కువగా ఉండే ఆహారం తీసుకున్నప్పుడు ఆకలి ఎక్కువగా ఉంటుంది. దాంతో అతిగా తింటాం. ఫలితంగా బరువు పెరిగే అవకాశం ఉంది.

**శక్తి హీనత:** ప్రొటీన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ప్రొటీన్ లోపంవల్ల రక్తహీనత ఏర్పడి తీవ్రమైన అలసట, బలహీనత, తల తిరగడం లాంటి సమస్యలు సంభవిస్తాయి.

**ఎంత ప్రొటీన్ అవసరం..?:** ఒక సాధారణ ఆరోగ్యవంతుడైన వ్యక్తికి ప్రతి కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ అవసరం. అయితే నిత్యం వ్యాయామం చేసేవారికి, గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, వృద్ధులకు, కొన్ని అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి ప్రొటీన్ అవసరం కొంత ఎక్కువగా ఉంటుంది.


**ప్రొటీన్ రిచ్ ఫుడ్స్:** మాంసం, చేపలు, గుడ్లు, పాలు, పెరుగు, చీజ్, పప్పులు, బీన్స్, చిక్కుళ్ళు, కాయధాన్యాలు, గింజలు లాంటి వాటిలో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

# గుండె బలహీన పడిందనేందుకు ప్రధాన సంకేతాలు



హృద్రోగ లక్షణాలంటే మనకు సాధారణంగా ఛాతిలో నొప్పే గుర్తుకు వస్తుంది. అయితే, ఆహారం అరగకపోవడం, దగ్గు, గాయాలు వంటివి కూడా ఛాతి నొప్పికి కారణంగా కావచ్చు. ఇక గుండె బలహీన పడిందనేందుకు ఇతర అనేక లక్షణాలు కూడా ఉన్నాయి. మరి అవేంటో ఈ కథనంలో తెలుసుకుందాం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటే అనుమానించాల్సిందే. గుండెకు రక్తప్రసరణ తగ్గినప్పుడు ఊపిరితిత్తుల్లో నీరు పేరుకుంటుంది. ఇలాంటప్పుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వస్తాయి. తగినంత రెస్టు తీసుకున్నా కూడా నీరసం వదలట్లేదంటే గుండె బలహీనపడిందని అర్థం. గుండె ద్వారా కండరాలు, ఇతర శరీర భాగాలకు ఆక్సిజనేటెడ్ రక్తం తగినంతగా సరఫరా కాకపోతే ఇలాంటి పరిస్థితి తలెత్తుతుంది. మెట్లు ఎక్కాలన్నా, బరువైన వస్తువులు మోసుకెళ్లాలన్నా ఇబ్బందులు ఎదురవుతాయి. ఎంత రెస్టు తీసుకున్నా నిత్యం నీరసం వేధిస్తోందంటే వెంటనే అప్రమత్తం కావాలని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో రక్తప్రసరణ సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండాలి. గుండె బలహీనపడ్డ సందర్భాల్లో రక్తాన్ని ఇతర భాగాలకు పూర్తిస్థాయిలో పంప్ చేయలేదు. దీంతో, శరీర భాగాల్లో పలు చోట్ల నీరు (ఫ్లూయిడ్స్) పేరుకుంటుంది. దీన్ని వైద్య పరిభాషలో ఎడిమా అని అంటారు. కాళ్లు, మడమల్లో వాపునకు ఎడిమానే కారణం. ఒకే చోట కదలకుండా కూర్చొంటే ఈ వాపు మరింత ఎక్కువ అవుతుంది. ఎడిమా ఉన్నప్పుడు ఒక్కోసారి దిగువ శరీర భాగం మొత్తం బరువుగా అనిపిస్తుంది. గుండె చలనంలో మార్పులపై నిత్యం దృష్టి పెట్టిఉంచాలి. గుండెఆరోగ్యానికిఇది ప్రధాన సంకేతం. గుండె చలనంలో అసాధారణ మార్పులు (ఎరిథ్మియా), దడ ఎక్కువ గా వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. గుండె బలహీనప డ్డప్పుడు మెదడుకు కూడా రక్త సరఫరా తగ్గుతుంది. ఫలితంగా తలతిరగటం, స్పృహతప్పడం, నిత్యం మత్తుగా ఉండటం వంటి సమస్యలు మొదలవుతాయి. కాస్త శ్రమ పడ్డా కూడా శరీరం వణుకుతున్నట్టు అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే గుండె బలహీనపడుతున్నట్టుగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో థైరాయిడ్ ప్రధానమైంది. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే అనేక కాంప్లికేషన్స్ ఎదురవుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉన్నట్లుగా తెలిసిన తర్వాత డాక్టరు సూచనలు పాటించటం ముఖ్యం. మందుల వాడకం, తినే ఆహారం విషయంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించటం అత్యుత్తమం. అందుకే ఒత్తిడులకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ కొంత సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. థైరాయిడ్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు. శరీర జీవక్రియలన్నీ సక్రమంగా జరగాలంటే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయాలి. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుం టాయి. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ%ెూ% ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. శరీరం శక్తిని వినియోగించుకునేందుకు, వెచ్చగా ఉండేందుకు, మెదడు, గుండె, కండరాలు, ఇతర అవయవాలు సక్రమంగా పని చేసేందుకు అవసరమైన హార్మోన్లను ఈ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అయోడిన్ లోపం, ఆటో ఇమ్యూనిటీ కారణంగా థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడ థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.


శరీర విధులపై ప్రభావం: థైరాయిడ్ గ్రంథి మెడ మధ్య స్వరపేటిక క్రింద భాగాన, కాలర్ ఎముక పైన సీతాకోక చిలుకను పోలిన ఆకారంలో ఉంటుంది. శరీరం పనితీరుకు అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల కారణంగానే మానవ శరీరంలో జీవక్రియలు, అభివృద్ధి సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా సమస్య ఏర్పడితే అది మొత్తం శరీర విధులను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ వ్యాధి ఒక దీర్ఘ కాలిక సమస్య. ఈ వ్యాధితో బాధపడే వారు అనేక ఆరోగ్య సమస్యలను (హృదయ స్పందన రేటు, మానసిక స్థితి, శరీరంలో శక్తి స్థాయిలు, జీవక్రియలు, ఎముకల ఆరోగ్యం, గర్భధారణ, శరీర ఉష్ణోగ్రత, కొవ్వు నియంత్రణ) ఎదుర్కోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ వ్యాధి అనేది లింగం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. అయితే ఈ సమస్య మగవారి కంటే ఆడవారిలోనే దాదాపు రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది.

డిఎస్‌హెచ్‌తో నిర్ధారణ: థైరాయిడ్ గ్రంథి ముఖ్యంగా రెండు ప్రధాన హార్మోన్లను థైరాక్సిన్ (టి-4), ట్రైయోడోథైరోనిన్ (టి-3)ని తయారు చేస్తుంది. టి 3, టి 4 హార్మోన్లు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించిన హార్మోన్లు. ఈ హార్మోన్లు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తాయి. టి3, టి 4 తయారీకి టిఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో టి 3,టి 4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి టిఎస్‌హెచ్ విడుదల అవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్థాయిని తెలుసుకోవడానికి టిఎస్‌హెచ్ పరీక్ష నిర్వహిస్తారు. టిఎస్‌హెచ్ సాధారణ స్థాయి పిఐయు/ ఎంల్ 0.35-5.50 సిఎల్‌ఐఎ వరకూ టిఎస్‌హెచ్ ఉంటుంది. 5.5 దాటితే టిఎస్‌హెచ్ స్థాయిని హైపోథైరాయిడ్‌గా పరిగణిస్తారు. అదేవిధంగా టిఎస్‌హెచ్ స్థాయి 0.4 ఎం యు/ ఎల్‌కంటే తక్కువగా ఉంటే హైపర్ థైరాయిడ్‌గా పరిగణిస్తారు. ఈ జాగ్రత్తలు తీసుకోవాలి: శరీరంలో థైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు 'హైపర్ థైరాయిడిజం', అదేవిధంగా థైరాయిడ్ హార్మోన్ తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయినప్పుడు 'హైపోథైరా యిడిజం' సమస్యల భారిన పడతారు.

డాక్టర్‌ను సంప్రదించటం మేలు: థైరాయిడ్ గ్రంథిలో వాపు లేదా అసౌకర్యంగా ఉన్నట్లు అయితే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ఒకవేళ రక్త పరీక్షలో బాగున్నప్పటికీ గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా మేరకు వెంటనే గొంతు స్కాన్ చేయించడం వంటివి చేయాలి. అవసరమైతే ఆ వాపుకు (ఎఫ్ఎన్ఏసి) పరీక్ష వంటివి కూడా తప్పక చేయించాలి. కుటుంబంలో గాయిటర్ లాంటి థైరాయిడ్ జబ్బు ఉన్నవాళ్లు అతిగా ఫ్రైడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, సోయా ఉత్పత్తి ఆహారం, క్యాబేజీ తినడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. తగినంతగా అయోడిన్, థైరాయిడ్ హార్మోన్‌ను కలిగి ఉండడం (థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి కావడానికి అయోడిన్ ఎంతో అవసరం. ఆహారంలో అయోడిన్ తగినంత లేకపోతే థైరాయిడ్ హార్మోన్ అనేది అవసరమైనంత విడుదల కాదు, దీంతో థైరాయిడ్ గ్లాండ్ కూడా వాపుకు గురవుతుంది). థైరాయిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది కావున ప్రొటీన్స్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న వారు శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. డాక్టర్ సూచనల మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒత్తిడి, ఆందోళనలను అదుపులో ఉంచుకోవాలి. వైద్యులు సిఫారసు చేసిన ట్యాబ్లెట్లను ప్రతి రోజూ క్రమం తప్పకుండా వేసుకోవాలి. థైరాయిడ్ టాబ్లెట్ వేసుకున్నాక ఇతర టాబ్లెట్స్ వేసుకోకూడదు. థైరాయిడ్ టాబ్లెట్లకు ఎండ తగలడం వలన కూడా వాటి ప్రభావం తగ్గిపోగలదు. కాబట్టి వాటిని ఎండ తగలని స్థలంలో పెట్టుకోవాలి.

# ఆశాదీపం



రామాపురం అనే చిన్న పల్లెటూరిలో, కష్టపడి పనిచేసే రాముడు అనే రైతు ఉన్నాడు. అతని ఊరికి నీటి సమస్య ఉంది. అక్కడి పంట నేలంతా వర్షాలు సరిగా కురవక, ఎండిపోయి బీటలు వారేది. పొలాలు పచ్చబడక, రైతులు కన్నీరు పెట్టేవారు. రాముడికి శుభోద్ అనే పదేళ్ల కొడుకు ఉన్నాడు. శుభోద్ చిన్నవాడే అయినా, ఊరి కష్టాన్ని అర్థం చేసుకునేంత సున్నితమైన మనసున్నవాడు. వర్షం పడినప్పుడల్లా, ఇంటి పైకప్పుల నుంచి కారిపోయే నీటిని చూసి, 'అయ్యో, ఇంత నీరు వృథాగా పోతోందే!' అని బాధపడేవాడు. ఒక రోజు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. తన పెంకుటింటి పైనుండి నీరు పెద్ద ధారల్లా కిందకు దూకుతోంది. శుభోద్ ఆ ధారను చూస్తూ ఉండగా, మెరుపులాంటి ఆలోచన ఒకటి అతని మదిలో మెరిసింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్లి 'నాన్నా! మన ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని ఒక గుంట తవ్వి అందులో నిల్వ పెట్టుకుంటే బాగుంటుంది కదా?' అని చెప్పాడు. మరుసటి రోజే, తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి పని మొదలుపెట్టారు. ఇంటి పక్కన పెద్ద గుంట తవ్వారు. నీటిని గుంటలోకి మళ్ళించడానికి కొన్ని పాత పైపులను, పెంకులను ఉపయోగించి ఒక చిన్న కాలువను నిర్మించారు. రాత్రే మళ్ళీ భారీ వర్షం కురిసింది. తెల్లారి ఉదయం లేచి చూస్తే, వారి శ్రమకు తగ్గ ఫలితం కనిపించింది. గుంట వర్షపు నీటితో నిండి, ఉంది. ఈ విషయం క్రమంగా ఊరంతా పాకింది. శుభోద్ ఆలోచనను విని గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. ప్రతి ఇంట్లోనూ గుంటలు తవ్వి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. కొద్ది కాలంలోనే రామాపురం నీటి సమస్య నుంచి పూర్తిగా బయటపడింది. ఎండిన పొలాలు పచ్చ బడ్డాయి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయి. శుభోద్ చిన్న ఆలోచన రామపురం ప్రజల జీవితాలలో కొత్త వెలుగు నింపింది.

# సోయరైతులకు కష్టాలు



**నిజామాబాద్,తెలంగాణ దిశ :** ఆరుగాలం కష్టించి పనిచేసే రైతన్నకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయి. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసాయన సంతోషం వారిని సమస్యలుకి నెట్టింది. ఓవైపు యూరియా కష్టాలు, మరోవైపు వానలతో పంటలు దెబ్బ తినడంతో రైతులు నష్టాలను చవి చూడాల్సి వస్తుంది.సోయా సాగుకు నడుం బిగించిన రైతులకు అధిక దిగుబడులు సాధించి లాభాలను అర్జించాలన్న ఆశ నిరాశగా మిగిలిపోతుంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సోయా పంటలు నేలకొరిగి దర్శనమిస్తున్నాయి. సోయా పంటల పరిస్థితిని చూసి రైతులు లబోదిబోమంటున్నారు. కామారెడ్డి జిల్లాలో పలు ప్రాంతాల్లో సోయా పంట సాగుకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తారు.జిల్లాలోని గాంధారి, తాడువాయి, లింగంపేట్, మధునూర్, బిచ్కుంద, జుక్కల్, మండలాల్లో నీ గ్రామాల్లో ఎక్కువగా రైతులు సోయా సాగు చేశారు. పంట ఎదుగుతున్న తరుణంలో భారీ వర్షాలు కురియడంతో సోయా పంట తీవ్రంగా దెబ్బతింటుంది. పంట ప్రగతి దశలోనే నిండా ముంచేతడంతో సోయా పరిస్థితి సోగయా లాగా తయారయింది.సోయా సాగు జరుగుతున్న సమయంలో వానాల వల్ల తమ పంట పూర్తిగా నష్టపోయామని, పంటపై పెట్టిన పెట్టుబడి పూర్తిగా నష్టపోయినట్లేనని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం అందించేందుకు కోరుతున్నారు.కురుస్తున్న వర్షాలకు జిల్లాలో వరి సాగు కూడా ఆశాజనకంగానే మారిందని, వానలతో వరి పంట తడిసి ముద్దవ్వడంతో ధాన్యం పొ ట్టపగిలి పంట సాగుకు నష్టం వాటిల్లి పరిస్థితి ఉంటుందని రైతులు దిగులు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో అత్యధికంగా అన్ని మండలాల్లో వరి సాగు అధికంగా జరుగుతోంది. చిన్న సన్నకారు రైతులు నానా తంటాలు పడి పంట సాగుకు అడుగులు వేసినప్పుడు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ఇబ్బంది పెడుతున్నాయి.నియోజకవర్గం లో వరి సాగు పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని రైతు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎరువుల కొరత ఇబ్బంది పెట్టినప్పటికీ పంట సాగుకు సన్నద్ధమ వుతుంటే భారీ వర్షాలు రైతులను మరింత బాధపెడుతున్నాయని పేర్కొంటున్నారు. రానున్న రోజుల్లో కూడా వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల వల్ల మరిన్ని వర్షాలు పడతాయని వాతావరణ శాఖ సూచిస్తుండడంతో పంట సాగు పరిస్థితి ఏ విధంగా ఉంటుందన్న ఆలోచన రైతులను కృంగదీస్తోంది.గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాను రెడ్ అలర్ట్ ప్రకటించడంతో కురుస్తున్న వర్షాలకు పంట భూములు నీటితో నిండిపోయాయి. మరో రెండు మూడు రోజులు ఇలాగే వర్షాలు కురిస్తే వరి పంట సాగు కూడా ప్రశ్నార్థకంగా మారి ప్రమాదం ఉంటుందని వ్యవసాయ అధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు.

# గ్యాప్ తగ్గిందా... పెరిగిందా..?

**కరీంనగర్,తెలంగాణ దిశ :** ఒకప్పుడు రాజకీయాలలో విమర్శలు విధానపరంగా ఉండేవి. కాలం మారుతున్న కొద్ది విమర్శలు వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించాయి. ముఖ్యంగా తెలంగాణలో గడిచిన 10 సంవత్సరాలుగా రాజకీయాలు వ్యక్తిగత జీవితాలను టార్గెట్ చేసే విధంగా మారిపోయాయి. వ్యక్తిగత విమర్శలు చేసుకోవడంలో నాయకులు పోటీపడ్డారు.

దానికి తోడు బజారు భాష ఉపయోగించడంతో మరింత చులకన అయిపోయారు. వాస్తవానికి ఇటువంటి పరిణామాలే రాజకీయాలపై మరింత దారుణమైన అభిప్రాయాన్ని ప్రజలకు కలిగేలా చేశాయి.తెలంగాణలో అధికారంలో

ఉన్నప్పుడు బండి సంజయ్ మీద భారత రాష్ట్ర సమితి ఎన్నో కేసులు పెట్టింది. భారత రాష్ట్ర సమితి నాయకులు అడ్డగోలుగా విమర్శలు చేశారు. వ్యక్తిగతంగా కూడా టార్గెట్ చేశారు. అప్పట్లో బండి సంజయ్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.

ఆ విషయాన్ని కూడా మర్చిపోయి తెలంగాణ పోలీసులు ఆయనను అనేక సందర్భాల్లో అరెస్ట్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. బండి సంజయ్ మీద కేసీఆర్ నుంచి మొదలు పెడితే కేటీఆర్ వరకు అడ్డగోలుగా మాట్లాడారు.

కెసిఆర్ అయితే తల ఆరు వక్కలు అవుతుందంటూ హెచ్చరించారు. కేటీఆర్ తంబాకు నములుతాడని బండి సంజయ్ ని ఉద్దేశించి విమర్శించారు. అంతేకాదు సన్నాసిని పార్లమెంట్ సభ్యుడిగా కరీంనగర్ ప్రజలు ఎన్నుకున్నారని దెప్పి పొడిచారు. ఇటీవల కామారెడ్డి, సిరిసిల్ల ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిసిన నేపథ్యంలో కేటీఆర్, బండి సంజయ్ పరస్పరం ఎదురుపడ్డారు. ఇద్దరు ఒకరికి ఒకరు పరస్పరం నమస్కారం పెట్టుకున్నారు. కుశల ప్రశ్నలు వేసుకున్నారు. దీంతో వీరిద్దరి మధ్య వైరం తగ్గిపోయిందని అనుకుంటే.. కేటీఆర్ బండి సంజయ్ పై పది కోట్లకు పరువు నష్టం దావా వేశారు.

ఫోన్ టాపింగ్ కేసులో తనను అనవసరంగా విమర్శిస్తున్నారని అందులో కేటీఆర్ పేర్కొన్నారు.కేటీఆర్ నుంచి లీగల్ నోటీసులు అందుకున్న తర్వాత బండి సంజయ్ స్పందించారు. తను లవంగాలు తింటే కూడా తంబాకు తింటున్నారు అన్నట్టుగా విమర్శించారని.. అడ్డగోలుగా మాట్లాడారని.. అసలు వ్యక్తిగత జీవితాన్ని కూడా టార్గెట్ చేసి విమర్శించారని.. అలాంటి వాటికి తాను ఎన్ని లీగల్ నోటీసులు పంపించాలని బండి సంజయ్ ప్రశ్నించారు.

ఇటువంటి లీగల్ నోటీసులకు తాను భయపడబోనని.. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనమీద ఎన్నో కేసులు పెట్టిందని.. ఆ కేసులకు తాను ఎన్నడూ భయపడలేదని

బండి సంజయ్ పేర్కొన్నారు. అంతేకాదు తాను రాజకీయాల్లోకి స్వతహాగా వచ్చానని.. స్వతహాగానే ఎదిగానని సంజయ్ వెల్లడించారు. కేటీఆర్ మాదిరిగా తండ్రి పేరు చెప్పుకొని తాను రాజకీయాల్లోకి రాలేదని సంజయ్ క్లారిటీ ఇచ్చారు.

# అదిలాబాద్ లో ఫస్ట్ ఏఐ స్కూల్

**అదిలాబాద్,తెలంగాణ దిశ :**ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఆశ్చర్యపోయేలా.. అడవి శ్రీరాంపూర్‌లోని గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ దూసుకుపోతున్నారు. అడవి శ్రీరాంపూర్.. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శ్రీరాంపూర్‌గా మారిపోయింది. తొలి ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేసిన రేవంత్ సర్కార్ అడవి శ్రీరాంపూర్ పేరులోనే కాదు.. ఊరు చుట్టూ కూడా అడవి లాంటి పరిసరాలే ఉ ంటాయ్. మంథని నియోజకవర్గంలో మారుమూల గ్రామం ఇది. ఇప్పుడు ఈ విలేజ్.. పట్టణాలను, నగరాలను మించిన టెక్నాలజీ రెవల్యూషన్‌కి కేరాఫ్‌గా మారింది. గ్రామిణ భారతంలో డిజిటల్ విప్లవాన్ని తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే.. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌లోని ఈ ప్రభుత్వ హైస్కూల్‌లో తొలి ఏఐ ల్యాబ్‌ని.. పయోనీర్ ల్యాబ్ సహకారంతో ఏర్పాటు చేసింది. టీ-ఫైబర్ సహకారంతో ప్రభుత్వ స్కూళ్లలో ఏఐ పాఠాలు అడవి శ్రీరాంపూర్.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దత్తత తీసుకున్న గ్రామం. ఇప్పుడిది.. ఏఐ శ్రీరాంపూర్‌గా వార్తల్లో నిలిచింది. ఈ స్కూల్‌లోనే.. ప్రభుత్వ పాఠశాలల్లో.. ఏఐ టెక్నాలజీ రెవల్యూషన్‌కు ఇది తొలి మెట్టు. ఇండియాలోనే ఎక్కడా లేని విధంగా.. ఓ ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ల్యాబ్‌ని ఏర్పాటు చేసింది టీఫైబర్ సంస్థ. దీనికోసం.. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తో పాటు టీ-ఫైబర్ టీమ్ 12 రోజుల పాటు రాత్రి, పగలు అనే తేడా లేకుండా పనిచేసింది. మొత్తానికి.. టీ-ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీఈవో మాధవితో కలిసి.. జడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్‌తో పాటు ఇంటర్నెట్ విలేజ్ సర్వైలెన్స్‌ని ప్రారంభించారు మంత్రి శ్రీధర్‌బాబు. రాష్ట్రంలో మరిన్ని గ్రామాలకు అందనున్న ఇంటర్నెట్ సేవలు మారుమూల అటవీ గ్రామమైన అడవి శ్రీరాంపూర్‌ని.. ఇంటర్నెట్ విలేజ్‌గా మార్చామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. ఈ గ్రామాన్ని.. ఏఐ విలేజ్‌గా మార్చేందుకు కోటి 20 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో.. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు.. ప్రభుత్వ పాఠశాలల్ని చూసి అసూయ పడేలా చేస్తామన్నారు శ్రీధర్ బాబు. రాష్ట్రంలో.. పైలట్ ప్రాజెక్ట్ కింద ఫైబట్ ఆప్టిక్‌తో ఇంటర్నెట్ విలేజ్‌గా మార్చేందుకు కొన్ని గ్రామాలను ఎంపిక చేశారు. ఇందులో.. మంత్రి శ్రీధర్‌బాబు నియోజకవర్గంలోని అడవి శ్రీరాంపూర్‌తో పాటు మరో రెండు సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలోనూ, మరొకటి ఆరోగ్యమంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గంలో ఉన్నాయి. అయితే.. తెలంగాణలో మొట్టమొదటి ఏఐ ల్యాబ్‌కు.. అడవి శ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్ కేరాఫ్‌గా మారింది. ప్రభుత్వ



పాఠశాలల్లో.. గూగుల్ సేవల్ని వినియోగించుకునేందుకు గూగుల్ సంస్థతోనూ.. టీ-ఫైబర్ సంస్థ ఒప్పందం చేసుకుంది. విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో పాఠాలు చెప్పేందుకు.. ఏఐ టూల్స్‌ని కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా.. కోడింగ్ బుక్స్‌ని కూడా అందుబాటులో ఉంచారు. దీనికి సంబంధించి.. నిజానికి అడవి శ్రీరాంపూర్‌లో ఆరు నెలల నుంచి ఉచిత ఇంటర్నెట్ సేవలు అందుతున్నాయి. ఇంటర్నెట్ కనెక్టివిటీతో ఊళ్లోని టీవీలన్నీ.. స్మార్ట్ టీవీలుగా మారిపోయాయ్. వై-ఫై కనెక్టివిటీతో.. ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లోనే అన్నీ వీక్షిస్తున్నారు. అయితే.. నామమాత్రపు రుసుముతో గ్రామగ్రామాన ఫైబర్ కేబుల్‌తో ఇంటర్నెట్ అందుబాటులోకి తెచ్చి.. రాష్ట్రాన్ని డిజిటల్ తెలంగాణగా మార్చాలన్నది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో.. తొలిదశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లో 2096 గ్రామపంచాయతీలకు టీ-ఫైబర్ ఆప్టిక్‌ని లింక్ చేశారు. ఇందుకోసం.. భారత్ నెట్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణకు 2500 కోట్లు అందించింది. అందులో భాగంగానే.. 20ఎంబీపీఎస్ స్పీడ్‌తో అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇంటర్నెట్ సేవలు అందుతున్నాయి. అడవి శ్రీరాంపూర్‌లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటయ్యాయి. నిఘా కోసం 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటన్నింటిని.. గ్రామపంచాయతీకి లింక్ చేయడంతో పాటు ముత్తారం పోలీస్ స్టేషన్‌కు, హైదరాబాద్‌లోని టీ-ఫైబర్ ఆఫీసుకు కూడా అనుసంధానం చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల.. ఈ గ్రామంలో క్రైమ్ రేట్ తగ్గేందుకు ఆస్కారముందనే చర్చ జరుగుతోంది. తెలంగాణలో ఇప్పటికే 94 మండలాల్లో.. టీ-ఫైబర్ సేవలు అందించేందుకు రంగం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టుతో.. అనేక ప్రభుత్వ సంస్థలను కనెక్ట్ చేసేందుకు నడుం బిగించారు. డిజిటల్ తెలంగాణ మిషన్‌లో.. అడవి శ్రీరాంపూర్ ఇప్పుడు ముందు వరుసలో నిలవడంతో.. గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పత్తి రైతుకు శరగోపం..



### దిగుమతి సుంకం ఎత్తివేసిన మోదీ ప్రభుత్వం
### మద్దతు ధరపైనా తప్పని ప్రభావం
### ఇప్పటికే తక్కువ ధరతో నష్టపోతున్న రైతాంగం

**అశ్వారావుపేట,తెలంగాణ దిశ :**పత్తి రైతుకు కేంద్ర ప్రభుత్వం శఠగోపం పెట్టింది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకునే పత్తి పంటపై ఉన్న సుంకాన్ని ఎత్తివేయడంతో దేశీయ రైతులు ఆందోళన చెందుతున్నారు. దీని ప్రభావం మద్దతు ధరపైనా పడనుంది. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకే విక్రయించుకుంటున్న పత్తి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. పెరుగుతున్న పత్తి సాగు విస్తీర్ణానికి అనుగుణంగానే పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతుండడంతో అప్పులపాలవుతున్నారు. భద్రాద్రి జిల్లావ్యాప్తంగా 5.92 లక్షల ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవుతుండగా.. అందులో 2.17 లక్షల ఎకరాల్లో ఒక్క పత్తి పంటనే రైతులు పండిస్తున్నారు. పత్తి దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకాన్ని ఎత్తివేసింది. దేశంలో పంట చేతికి అందే కీలక సమయానికి పత్తి దిగుమతిపై ఉన్న 11 శాతం సుంకాన్ని తగ్గించడంతో స్పిన్నింగ్ మిల్లులు విదేశాల నుంచి పంట దిగుమతితోపాటు నిల్వ చేసుకునే అవకాశం కల్పించింది. మొదట సుమారు 40 రోజులపాటు సెప్టెంబర్ 30 వరకు దిగుమతి సుంకం ఎత్తివేసిన కేంద్రం.. తర్వాత డిసెంబర్ 31 వరకు పొడిగించింది. మిల్లర్ల ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి పంట దిగుమతులు చేసుకునేలా సుంకం భారాన్ని తగ్గించిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లో ధరపై కచ్చితంగా తీవ్ర ప్రభావం ఉంటుందని పత్తి రైతులు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతులు, రైతు సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర కంటే వ్యాపారులు తక్కువ ధరకే పత్తి పంటను కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లోనూ నాణ్యత సాకుగా మద్దతు ధరకు అటు, ఇటుగా రైతులు విక్రయించుకుంటున్నారు. పెట్టుబడి తెచ్చుకుని వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి మరింత దీనంగా ఉంటోంది. వడ్డీ వ్యాపారి చెప్పిన ధరకే పంటను విక్రయించుకోవాల్సిన దుస్థితి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ధర మరింత తగ్గిపోతుందేమోననే ఆవేదన రైతుల్లో కనిపిస్తోంది. సెప్టెంబర్ 30 వరకే సుంకం ఎత్తివేత అని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తర్వాత దానిని డిసెంబర్ 31 వరకు పొడిగించింది. దీంతో రైతు ప్రయోజనాలను విస్మరించిందనే ఆరోపణలు కేంద్ర ప్రభుత్వం ఎదుర్కొంటోంది.

పెరుగుతున్న సాగు..:భద్రాద్రి జిల్లాలో పెరుగుతున్న పత్తి సాగుకు అనుగుణంగానే పెట్టుబడులు కూడా రైతులకు ఆర్థిక భారంగా తయారవుతున్నాయి. ఒక్కో ఎకరం సాగు ఖర్చు సుమారు రూ.35 వేల నుంచి రూ.50 వేల వరకూ అవుతోంది. సొంత భూమి ఉన్న రైతుల ఖర్చు రూ.30 వేలకు పైగానే ఉంటోంది. కౌలు రైతులు రూ.50 వేలకు పైగానే పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. దిగుబడి సగటున 6 క్వింటాళ్లు ఉంటే.. పొట్టి రకం రూ.46 వేలు, పొడుగు రకం రూ.48 వేల మధ్య ఆదాయం లభిస్తుంది. ఈ లెక్కన రైతుకు నష్టమే తప్ప లాభాలు కనిపించడం లేదు. శ్రమను కూడా నష్టపోవాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పంట కొనాల్సి ఉన్నా.. రైతు చేతికి పంట అందే సమయానికి ఏదో ఒక సమస్య వెంటాడుతోంది. తేమ శాతాన్ని సాకుగా చూపుతుండడంతో తక్కువ ధరకే రైతులు అమ్ముకోవాల్సి వస్తోంది. వేల నుంచి రూ.3 వేల వరకు నష్టపోవచ్చని రైతు సంఘం నాయకులు అంచనా వేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఏటా పత్తి సాగు పెరుగుతోంది. 2023-24 సీజన్‌లో మొత్తం పంటలు 5,47,954 ఎకరాల్లో సాగు అవగా.. ఇందులో పత్తి సాగు 2,02,262 ఎకరాలు ఉంది. అలాగే 2024-25 సీజన్‌లో 5,90,680 మొత్తం సాగు విస్తీర్ణంలో పత్తి సాగు 2,03,560 ఎకరాలు, 2025-26 సీజన్‌లో 5.92 లక్షల ఎకరాలకు పత్తి 2.17 లక్షల ఎకరాల్లో సాగవుతోంది.

# బ్లాక్ మెయిల్ కు కార్పొరేట్ సంస్థలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వైద్య, విద్య విషయాల్లో ప్రయివేటు సంస్థలు షాక్ ఇస్తున్నాయి. ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకం కింద నిధులను విడుదల చేయడం లేదని ప్రయివేటు కళాశాలలను బంద్ చేయాలని యాజమాన్యాలు నిర్ణయించాయి. ఈరోజు కొన్ని కళాశాలలను బంద్ చేశాయి. దాదాపు పద్దెనిది వందల కోట్ల రూపాయలకు సంబంధించి టోకెన్లు ఇచ్చినప్పటికీ వాటికి సంబంధించిన నగదు చెల్లింపు జరగలేదని ప్రయివేటు కళాశాలల యాజమాన్యం చెబుతుంది. అవి చెల్లించేంత వరకూ కళాశాలలను బంద్ చేస్తామని ప్రభుత్వానికి ప్రయివేటు కళాశాలల యాజమాన్యం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం వారితో చర్చలు జరిపేం దుకు సిద్ధమయింది.అయితే ప్రభుత్వం వాదన మరొకలా ఉంది. ప్రయివేటు కళాశాలలు సరైన అధ్యాపక సిబ్బంది లేకుండా కేవలం రికార్డుల్లోనే చూపుతూ, విద్యార్థుల సంఖ్య విషయంలో కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారని అనుమానిస్తుంది. గత కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రయివేటు కళాశాలల విషయంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నివేదిక సమర్పించారు. అనేక ఇంజినీరింగ్ కళాశాలలో సరైన వసతులు లేకుండానే విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేయడానికి, ఫీజు రీఎంబర్స్ మెంట్ కింద దోచుకోవడానికి సిద్ధమ య్యాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందించకుండా ఈ పథకాన్ని దుర్వినియోగం చేసుకుంటూ నకిలీ సర్టిఫికెట్లు పెట్టి దోపిడీకి తెరతీశాయంటున్నారు. మొత్తం మీద ప్రయివేటు కళాశాలల యాజమాన్యం ప్రభుత్వానికి అల్టిమేటం ఇవ్వ దంపై ప్రభుత్వం కూడా సీరియస్ అయింది... మరొకవైపు ప్రయివేటు వైద్య శాలలు కూడా ఇదేరకమైన బెదిరింపులకు దిగాయి. బకాయి చెల్లింపులు ఆలస్యం అవుతున్నందుకు నిరసనగా తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల సెప్టెంబర్ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. అధికారులతో పలు సార్లు చర్చలు జరిపినా, హామీలు ఇచ్చినా, చెల్లింపుల విడుదలలో ఆలస్యం కొనసాగుతూనే ఉందని స్పష్టం చేసింది. ప్రజలకు, లబ్ధిదారులకు కలిగే అసౌకర్యంపై చింతిస్తూ, తమ పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరింది. అయితే ఆరోగ్య శ్రీ సేవల విషయంలో కూడా దొంగ బిల్లులు చేసుకుని నగదును తమ ఖాతాల్లో వేసుకుంటున్నాయన్న భావన సామాన్య ప్రజల్లో ఉంది. ఆరోగ్య శ్రీపేరుతో దొంగ బిల్లుల సృష్టించడమే కాకుండా, అవసరం లేకపోయినా ఆపరేషన్ లు, ఇన్ పేషెంట్ గా ఉంచడంతో పాటు వారికి నాణ్యమైన వైద్యం అందించకుండానే ప్రభుత్వం నుంచి లక్షల రూపాయల బిల్లులను కాజేసేందుకు ప్రయివేటు కార్పొరేట్ ఆసుపత్రులు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై కూడా సమగ్ర విచారణ జరపాలన్నడిమాండ్ ఉంది. ఈ ఏడాది తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ దఫా హెచ్చరిక. దీనికంటే ముందు పది రోజుల పాటు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసి, చెల్లింపులు చేస్తామన్న అధికారుల హామీ తరువాత సమ్మెను ఉపసంహరించుకుంది. మొత్తం మీద ప్రయివేటు విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులు ప్రభుత్వంపై బ్లాక్ మెయిల్ కు దిగడం చర్చనీయాంశమైంది.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## ప్రాజెక్ట్ ఆఫీస్ రాజశేఖర్

**కమాన్‌పూర్,తెలంగాణ దిశ :**క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఓసిపి-1 ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటు వంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేసన్తూ, నైపుణ్యం సాధిసన్తూ



ముందుకెళ్లాలన్నారు. అంతేకా కుండాకంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శిం చి మన రీజియన్ పేరు నిల బెట్టాలనికోరారు. క్రీడల్లో గెలుపోటము లు సహజమని, వాటిని సమా నంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలనాయకులు ఎం.రామచం ద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి.రాజేశం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సూపర్వైజర్ పర్సా కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారులకు గ్రామాలకు కేటాయింపు

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండలంలో గ్రామ పరిపాలన అధికారులకు పూర్తిస్థాయిలో గ్రామాలను తహసిల్దార్ ముస్త్యాల వాసంతి కేటాయించారు. గతంలో నలుగురిని గ్రామాలు కేటాయించగా ప్రస్తుతం ఆరుగురికి పూర్తిస్థాయిలో కేటాయించారు. ఇందులో ఎం. కృష్ణ ( రాజాపూర్) డి. రాజేందర్( కమాన్ పూర్ 1, 2,) డి .నాగరాజు( రొంపి కుంట) బి జ్యోతి( నాగారం లింగాల పెంచికలపేట). కే రవీందర్ (జూల పల్లి ములకలపల్లి. ) కె అశోక్ కు (పేరా పల్లి గొల్లపల్లి )గ్రామాలను కేటాయించారు గతంలో కేటాయించిన వాటిని మారుస్తూ ఆయా గ్రామాల గ్రామ పరిపాలన అధికారులు బాధ్యతలు అప్పగించారు.

# పని ప్రదేశాల్లో ఫిర్యాదుల కమిటీ తప్పనిసరి



**లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,తెలంగాణ దిశ :** ప్రభుత్వ, ప్రైవేటు, సంస్థలు కంపెనీలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహి ళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జెడ్పీ సమావేశ మందిర ంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వర్క్ షాప్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది మంది కంటే ఎక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉన్న అన్ని సంస్థలు, కంపెనీలు కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు పూర్తి చేయాలన్నారు. కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నెంబర్లు, లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్లు ప్రదర్శించాలని ఆదేశించారు. పది మంది కంటే తక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉంటే వారిని జిల్లా లేదా మండల నోడల్ యూనిట్లో చేర్చాలన్నారు. ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటి పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధితురాలు తప్పనిసరిగా తమ సంస్థ లేదా కార్యాలయంలోని ఐసీసీలో ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంటాయని అన్నారు. అదే తరుణంలో మహిళలకు మేలు చేసే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ జిల్లా స్థాయి కమిటీకి అనుబంధంగా ఉంటుందని తెలిపారు. ఐసీసీలో పరిష్కారంకాని సమస్యలను జిల్లా కమిటీకి తీసుకురావచ్చని సూచించారు. వేధింపులకు గురైన మహిళ 90 రోజుల్లోగా తన ఫిర్యాదును సమర్పించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ విధులు, బాధ్యతలను వివరించారు.

# పాలకులు అధికార దాహం వీడాలి..!

దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జీఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జీఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జీఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్లపైనా జీఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జీఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండించిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు, ఎమ్మెల్యలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4-5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించు కోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడింది. వివేకా నందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సిబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ-కార్ రేసులో అవినీతిని నిగ్గు తేల్చడం లేదు. కేసులే అపరిష్కృ తంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి.

# దూరమైన నేతలు..ఇక దూరమే



**విజయవాడ,తెలంగాణ దిశ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండే నేతలను దూరం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ ఆంధ్రప్రదేశ్ లో ఓటమి పాలయి పదిహేను నెలలు గడుస్తు న్నా ఇంకా చాలా మంది నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. వీరందరి పేర్లను పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తెప్పించుకున్నట్లు సమాచారం. ఇప్పటి వరకూ యాక్టివ్ గాఉన్న నేతలు ఎవరు? దూరంగా వ్యవహరిస్తున్న నేతలు ఎవరన్న దానిపై జాబితా జగన్ కు చేరినట్లు తెలిసింది. దాదాపు వంద మందికిపైగా నే నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలిసి జగన్ పార్టీ ముఖ్య నేతల ముందు ఇటీవల అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం వారందరికీ తాను చెప్పినట్లుగా చెప్పాలని, దూరంగా ఉండదలచుకుంటే నిక్షేపంగా పార్టీ నుంచి వెళ్లిపోవచ్చన్న సందేశం పంపాలని నేతలకు చెప్పాలని జగన్ సూచించారట. ఈ బాధ్యతను సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించినట్లు పార్టీ లో చర్చ జరుగుతుంది. పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండే వారిని తనతో పాటు కార్యకర్తలు కూడా మరోసారి దగ్గరకు తీయరని జగన్ కటువుగానే చెప్పినట్లు తెలిసింది. ఓటమిపాలయ్యామని, గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికే టిక్కెట్ ఇస్తామని భావిస్తే అది భ్రమ అవుతుందని, నేతలను మార్చేందుకు కూడా తాను వెనకాడబోమని, ఇటువంటి నేతలను స్పేర్ చేయనని సీరియస్ గానే హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. కొరత సమస్య ఉన్నప్పటికీ ఆ నియోజకవర్గాల్లో రైతులతో కలసి ఆందోళనలో పాల్గొనకపోవడం, మెడికల్ కళాశాల ప్రయివేటీకరణపై పెదవి విప్పకపోవడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణించిన జగన్ కొందరు నేతలు వారు సీనియర్లయినా పక్కన పెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. అందులో నలుగురు సీనియర్ నేతలు కూడా ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో తమ వారసులు ఆ యా నియోజకవర్గాల్లో పోటీ చేస్తారని వారు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా వారసులను కూడా అనుమతించే ప్రసక్తి లేదని తేల్చి చెప్పినట్లు పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు అన్నారు. దీంతో రానున్న కాలంలో నేతలందరూ బయటకు వస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# ఆ ఎమ్మెల్యేలకు షాక్....

**అనంతపురం,తెలంగాణ దిశ :** అనంతపురం పట్టణ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదు. ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో స్థానిక ఎమ్మెల్యే భాగస్వామ్యం ఏ మాత్రం లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు దగ్గుబాటి వంటి నేతలను పక్కన పెట్టేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. కేవలం పదిహేను నెలల్లోనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ఏ ఎమ్మెల్యే విషయంలోనూ ఇక ఉదారంగా వ్యవహరించకూడదన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలిసింది. అందుకు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు తొలుత షాక్ ఇచ్చారని పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది.వివాదాన్ని కొని తెచ్చుకుంటున్న ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసైడ్ అయినట్లుంది. అందుకే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు చెందిన నియోజకవర్గంలోనే మూడున్నర లక్షల మందితో భారీ బహిరంగసభ జరిగినా అందుకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలో నూ ఆయనను దూరంగా ఉంచడంతో షాక్ ట్రీట్ మెంట్ కు చంద్రబాబు రెడీ అయ్యారని పార్టీలో వినికిడి. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ ఏర్పాట్లను అనంతపురం జిల్లాలో ఉన్న మిగిలిన ఎమ్మెల్యే లు, మంత్రులు, దేవినేని ఉమ, వంటి వారకు మాత్రమే పర్యవే క్షించారు.దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను ఏ విషయంలోనూ ఇన్ వాల్వ్ చేయకపోవడంతో మిగిలిన ఎమ్మెల్యేలు కూడా దారిలో పడ తారని చంద్రబాబు ఈ మార్గాన్నిఎంచుకున్నట్లు కనపడుతుంది. దగ్గు బాటి ప్రసాద్ పార్టీ హైకమాండ్ కు మరింత దగ్గరయి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీలో ఉన్న తన ప్రత్యర్థులకు చెక్ పెట్టాలనుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను దూషించడంతో? పాటు నియోజకవర్గంలో పార్టీ నేతలను కలుపుకుని పోకపోవడం కూడా చంద్రబాబు ఆగ్రహానికి కారణమని అంటున్నారు. పిలిచి టిక్కెట్ ఇచ్చినా, తొలిసారి ఎమ్మెల్యేల అయిన తర్వాత పార్టీలో సీనియర్ నేతలను దూరంగా పెడుతుండటం తో పాటు వివాదాల్లో చిక్కుకోవడంతో దగ్గుబాటి ప్రసాద్ ను అనేక సార్లు చంద్రబాబు హెచ్చరించారు. అయినా ఫలితం లేదని తెలిసిన తర్వాత మాత్రమే చంద్రబాబు దగ్గుబాటిని దూరం పెట్టారని, అనంంతపురం సభలో కనీసం పలకరించడం, ఆయన పేరు ప్రస్తావించడం చేయకపోవడాన్ని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. దగ్గుబాటిని చూసైనా మిగిలిన ఎమ్మెల్యేలు కంట్రోల్ లోకి వస్తారని భావిస్తున్నారు.

# అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు



**విజయవాడ,తెలంగాణ దిశ :** ప్రజాస్వామ్యంలో అసెంబ్లీని రాజకీయ కారణాలతో బహిష్కరించిన పార్టీగా ప్రజల్లో ఛీత్కారాలను ఎదుర్కొంటున్న వైసీపీ.. తమపై ప్రజాగ్రహం వెల్లువెత్తే అవకాశాలను గుర్తించినట్లుగా కనిపిస్తోంది. రాజ్యాంగం ప్రకారం ప్రజా ప్రతినిధి పని.. అసెంబ్లీకి హాజరై.. చట్టాలు చేయడంలో పాలు పంచుకోవడం.. తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించడమే. బయట దందాలు చేసుకుంటామని.. రాజకీయాలు చేయడానికి ఎమ్మెల్యే పదవి అవసరం లేదు. బాధ్యతలు నిర్వహిస్తేనే పదవి ఉంటుంది. ఇప్పటి వరకూ వైసీపీ ఎమ్మెల్యేల్లా ఎవరూ వ్యవహరించలేదు.ఇది వైపరీత్యం కిందకే వస్తుంది. అందుకే ప్రజలు కూడా వీరి గురించి ఆలోచించాల్సిన పరిస్థితిలో పడ్డారు.జగన్ మోహన్ రెడ్డి తనకు అనుకూల మీడియాతో సమావేశం పెట్టినా.. వారు కూడా అసెంబ్లీకి ఎందుకు వెళ్లరని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓ జాతీయ మీడియాకు చెందిన రిపోర్టర్ ఇదే ప్రశ్న అడిగారు. ఇక్కడ ప్రెస్మీట్లు పెట్టి గంటల తరబడి మాట్లాడే బదులు ఆ చెప్పేదేదో అసెంబ్లీకే వెళ్లి చెప్పవచ్చు కదా అని అడిగితే జగన్ సమాధానం చెప్పడానికి ఇబ్బంది పడ్డారు. జాతీయ మీడియాలోనూ ఆయన వ్యవహారశైలి, చేస్తున్న రాజకీయంపై చర్చ జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై ఏ మాత్రం నమ్మకం లేని ఆయన రాజకీయాలపై విమర్శలు వస్తున్నాయిఅసెంబ్లీకి హాజరు కాని వాళ్లకు జీతభత్యాలు ఆపేయడం, అనర్హతా వేటు వేయడంపై సముచితమని.. ముఖ్యంగా.. సరైన కారణం లేకుండా.. చిన్నపిల్లల్లా చట్ట విరుద్ధమైన డిమాండ్లను పెట్టి.. అవి ఇస్తేనే వస్తామని మంకుపట్టు పట్టే రాజకీయ నేతలకు షాక్ ట్రీట్ మెంట్ అవసరమని భావిస్తున్నారు. భవిష్యత్ లో ఇలాంటివి పెరగకుండా ఉండాలంటే.. ఇప్పుడు ఇలాంటి తప్పుడు పనులు చేయుకండా శిక్షించాల్సిందేనన్న భావన ఉంది. అందులో భాగంగానే .. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఈ అంశాన్ని విస్తృతంగా చర్చల్లోకి పెడుతున్నారు. ప్రజల్లో కూడా వైసీపీ ఎమ్మెల్యేలు, జగన్ తీరుపై చర్చ జరుగుతోంది.గతంలో పార్టీల అధినేతలు అసెంబ్లీని బహిష్కరించారు కానీ మొత్తం ఎమ్మెల్యేలు కూడా వెళ్లవద్దని ఎవరూ నిర్ణయం తీసుకోలేదు. ఆ తరహాలోనే జగన్ కూడా.. ఇప్పుడు తన విధానం మార్చుకుని పార్టీ ఎమ్మెల్యేలను పంపించాలని.. తాను మాత్రం దూరంగా ఉండాలని అనుకుంటున్నారు. మాట్లాడే అవకాశం వస్తే తాము అసెంబ్లీకి వస్తామని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఇప్పటికే మీడియాకు చెప్పారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాట్లాడే అవకాశం ఇస్తామని అంటున్నారు. వారు అసెంబ్లీకి వెళ్తేనే కదా మాట్లాడే అవకాశం ఇస్తారో లేదో తెలిసేది. అందుకే.. ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపాలని జగన్ ప్రాథమికంగా నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. కానీ ఆయనకు ఓ ఆత్మన్యూనతాభావం ఉంది. అసెంబ్లీలో ఎవరైనా బాగా మాట్లాడితే.. తనను డామినేట్ చేశారనుకుంటారు. ఆ భావన పెరిగితే.. పంపినా డ్రామాలాడి బయటకు వచ్చేలా చేస్తారు.

# లిక్కర్ కేసులో మరో చార్జిషీట్..



**తిరుపతి,తెలంగాణ దిశ :** ఏపీ మద్యం కుంభకోణ కేసులో సిట్ 86 పేజీల మూడో అదనపు చార్జిషీట్ దాఖలు చేసింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు, నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ లు లిక్కర్ స్కామ్‌లో కీలకంగా ఎలా వ్యవహరించారో ఇందులో వివరించినట్లుగా తెలుస్?తంది. ముఖ్యంగా మద్యం ముడుపుల రవాణా, పంపిణీ , సంబంధిత అక్రమ కార్యకలాపాల గురించి వివరాలను ఈ చార్జిషీట్‌లో పొందు పరిచారు. ఇది కేసు దర్యాప్తులో మరో ముందడుగుగా భావిస్తున్నారు.జూలై 19, 2025న 300 పేజీల ప్రాథమిక చార్జిషీట్‌ను సిట్ దాఖలు చేసింది. ఆగస్టు 11, 2025న 200 పేజీల రెండో చార్జిషీట్, ఇప్పుడు 86 పేజీల మూడో అదనపు చార్జిషీట్ కోర్టులో నమోదు చేసింది. ఈ చార్జిషీట్‌లో మద్యం ముడుపుల రవాణాలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని, అతని సహాయంతో వెంకటేష్ నాయుడు, నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ ముడుపులను అక్రమంగా తీసుకొచ్చి పంపిణీ చేశారని పేర్కొంది. ఎన్నికల సమయంలో తెలంగాణ నుంచి ఏపీ సరిహద్దులకు రూ.8.20 కోట్ల నగదును బాలాజీ తీసుకొచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మద్యం సిండికేట్‌లో ముడుపుల సేకరణ, దాచిపెట్టడం, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చడంలో పాలుపంచుకున్నారని, అతని పీఏలు నవీన్ కృష్ణ, బాలాజీ యాదవ్ ఈ ప్రక్రియలో సహకరించారని సిట్ వెల్లడించింది. వెంకటేష్ నాయుడు చెవిరెడ్డి మిత్రుడిగా ఈ కార్యకలాపాల్లో ముఖ్య పాత్ర పోషించారని సిట్ తేల్చింది. ఈ నలుగురిలో పరారీలో ఉన్న ఇద్దర్ని ఇండోర్‌లో సిట్ అధికారులు అరెస్టు చేశారు. చెవిరెడ్డి , వెంకటేష్ నాయుడ్ని శ్రీలంకకు వెళ్తూండగా బెంగళూరులో అరెస్టు చేశారు. ఈ కేసులో మొత్తం కేసులో 19 సంస్థలు, 29 మంది వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. ఇప్పటికి ఈ కేసులో సిట్ దర్యాప్తులో 268 మంది సాక్షులను విచారించగా, రూ.62 కోట్లు సీజ్ చేశారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాల డేటా, కాల్ రికార్డులు, గూగుల్ టేక్అవుట్ సమాచారం వంటి ఆధారాలు చార్జిషీట్‌లో సాక్ష్యాలుగా ప్రవేశ పెట్టారు.గత రెండు వారాలుగా సిట్ అధికారులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చెందిన కంపెనీల కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. అలాగే జగన్మోహన్ రెడ్డికి సన్నిహితుడిగా పేరున్న సునీల్ రెడ్డి కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహించారు. చెవిరెడ్డి..కంపెనీల్లో లభించిన ఆధారాలను సమర్పించారు. లిక్కర్ కేసు రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించినదని సిట్ చెబుతోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరు గతంలో చార్జిషీట్‌లో పేర్కొన్నారు. మరో వైపు తనను అరెస్టు చేసి 90 రోజులు దాటిందని.. డిఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# కొడుకు, కూతురు మధ్య విజయమ్మ



**కడప,తెలంగాణ దిశ :**విజయమ్మ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణిగా ఉమ్మడి రాష్ట్రానికి సుపరిచితం. భర్త ఉన్నంతవరకు రాజకీయాల కోసం మాట్లాడలేదు విజయమ్మ. భర్త ఏనాడైతే మరణించారో నాటి నుంచి ఆమె బయటకు వచ్చారు. ముందుగా కుమారుడి కోసం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అభ్యర్థించారు. తన అభ్యర్థనను తిరస్కరించడంతో వ్యతిరేకించారు. జగన్మోహన్ రెడ్డి పార్టీకి అన్నీ తానై వ్యవహరించారు. చివరకు ఆ పార్టీ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేశారు. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఊరు వాడ ప్రచారం కూడా చేశారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. తన అన్న జగన్మోహన్ రెడ్డికి అండగా ఉంటూ వచ్చిన షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు విజయమ్మ. తర్వాత షర్మిలకు అండగా నిలిచారు. అదే షర్మిల ఏపీ రాజకీయాల కు రావడంతో విజయమ్మ ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. అయితే ఆ కుటుంబంలో తలెత్తింది రాజకీయ విభేదం కాదు.. వ్యక్తిగత ఆస్తి వివాదాల్లో మాత్రమే వారి మధ్య విభేదాలు రాజకీయ వైరానికి దారితీసాయని తాజా పరిస్థితులు తెలుస్తున్నాయి.సరస్వతి పవర్ ఇండస్ట్రీకి సంబంధించిన భూముల విషయంలో కోర్టు వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఆమె చెన్నై నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ ను ఆశ్రయించారు. అయితే తన కుమారుడు జగన్మోహన్ రెడ్డి రాజకీయ మైలేజీ కోసమే ఇదంతా చేస్తున్నారని ఆరోపించడం విశేషం. చెల్లెలు షర్మిల తో ఆయనకు రాజకీయ కలహాలను పరిష్కరించుకునేందుకే.. జగన్మోహన్ రెడ్డి ఎన్సీఎల్టీ హైదరాబాద్ బెంచ్ లో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. సరస్వతీ పవర్ లిమిటెడ్ లో వాటాల బదలాయింపు, రిజిస్టర్ లో వాటాదారుల పేర్లు మార్పుపై ఎన్సీఎల్టీ హైదరాబాదులో ఇదివరకే జగన్ పిటిషన్ దాఖలు చేయడం చేశారు. అయితే తాజాగా విజయమ్మ మాత్రం.. ఆ ఇద్దరూ తన పిల్లలు కావడంతో వారి రాజకీయ గొడవల్లో చిక్కుకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ వివాదానికి కార్పొరేట్ రంగు పులిమి జగన్ తన రాజకీయ మైలేజీకి వాడుకోవడం విచారకరమని వాపోయారు. గిఫ్ట్ డీడ్ లు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఒప్పందం అని.. చట్ట ప్రకారం దానికి ప్రాధాన్యమవుతుందన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రైవేటు, వ్యక్తిగత వివాదాలకు కార్పొరేట్ రంగు అద్ది తమ ప్రతిష్టను దెబ్బతీసే అంశమని విజయమ్మ పేర్కొన్నారు.ప్రస్తుతం విజయమ్మ విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు కుమార్తెకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తున్నారు. అలాగని కుమారుడు జగన్మోహన్ రెడ్డిని విడిచి పెట్టుకోవడానికి ఇష్టపడడం లేదు. అయితే ఆమె పరిస్థితిని చూసి చాలామంది ఆశ్చర్యపోతున్నారు. చెన్నై కోర్టులో తాజాగా ఆమె చేసిన ఆరోపణలు చూస్తుంటే జగన్మోహన్ రెడ్డిని పూర్తిగా తప్పు పట్టినట్టు కనిపిస్తున్నారు. కానీ అదే జగన్మోహన్ రెడ్డితో కుటుంబ వేదికలు పంచుకుంటు న్నారు. దగ్గరకు తీసుకుని ఆత్మీయతను పంచుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం షర్మిల తో కలిసి నడుస్తున్నారు. ఆమెకు సింహభాగం ప్రయోజనాలు కల్పించాలని కోరుతున్నారు. ఒక్కటిమాత్రం నిజం.. పిల్లల మూలంగా విజయమ్మ పూర్తిగా డిఫెన్స్ లో పడ్డారు. ఏం చెయ్యాలో పాలు పోలేని స్థితిలో ఉన్నారు.

## చల్లా చల్లని చందమామా..

# నిన్ను మండే సూర్యుడిగా మారుస్తాం



చందమామ రావే..జాబిల్లి రావే అని పసిపిల్లలకు పాటల రూపంలో జోకొట్టినా వెన్నెల రాత్రులపై ఎన్నో యుగళగీతాలు వచ్చినా అడవికా చిన వెన్నెల అని సామెతలు ఉన్నాయి. చందమామ ఈ అవనిపై యుగయుగాలుగా చల్లటి వెన్నెల కురిపిస్తున్నాడు. అయితే ఆయనకు కూడా మానవుల నుంచి ముప్పు రానుంది. జాబిల్లిపై ఏకంగా అణురి యాక్టర్ నిర్మించేందుకు అమెరికా, చైనా, రష్యాలు పోటీపడుతుండ టంతో యావత్ ప్రపంచం ఉలిక్కిపడుతోంది. వాస్తవానికి ఈ ప్రతిపాదన గతంలోనే ఉన్నా చైనా, రష్యాలు దూసుకురావడంతో అమెరికా సైతం రంగంలోకి దిగడంతో పోటీ ప్రారంభమైంది.

ఎందుకు?: చంద్రునిపై వాతావరణం పరిశోధనలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి అనుకూలం కాదు. దీంతో సోలార్ ప్యానెల్స్ అక్కడ నిరుపయోగమే. దీంతో విద్యుత్ ఉత్పత్తికి న్యూక్లియర్ రియాక్టర్లు అవసరమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. చంద్రునిపై అనేక భాగాల్లో సూర్యరశ్మి ప్రసరించదు. దీంతో వీటి నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. సుదీర్ఘకాలం పరిశోధనలు నిర్వహించేందుకు ఈ రియాక్టర్లు అవసరమని ఆ దేశాలు వాదిస్తున్నాయి.

భౌగోళిక అంశాలు: అందుకే చంద్రునిపై త్వరితంగా అణు రియాక్టర్ నిర్మిస్తే అందులో తమదే పైచేయి అవుతుందని ఈ దేశాలు భావిస్తున్నాయి. చంద్రునిపై అపారంగా ఖనిజాలున్నట్లు తెలుస్తోంది. ఆర్థికంగానూ, పరిశోధనల అంశంలోనూ ముందంజలో ఉండాలని ఈ దేశాలు పోటీపడుతున్నాయి. ప్రత్యేకించి చంద్రునిపై మానవ ఆవాసాలు ఉండాలంటే కచ్చితంగా విద్యుత్ అవసరం. ఈ రియాక్టర్ నిర్మాణంతో అతి త్వరలోనే చంద్రునిపై నివాసముం డాలని ఈ దేశాలు యోచిస్తున్నాయి.

అంతా ఈజీ కాదు: అయితే అంతరిక్ష ఒప్పందం ప్రకారం అంతరిక్షం లో దేశాల మధ్య పోటీ ఉండకూడదు. ఆయుధాలను మోహరించకూ డదు. శాంతి ప్రయోజనాలకే వినియోగించాలి. కానీ ఈ ఒప్పందం ఈ దేశాలను ఎంతవరకు నిలువరించగలదన్నదే ప్రశ్న. ఇప్పటివరకు సాంకేతిక, సమాచార, సైనిక ఉపగ్రహాలు ఉన్న అంతరిక్షంలో అణు రియాక్టర్ రానుండటం అందరిలో ఆందోళన కలిగిస్తోంది. చంద్రు నిపై నిర్మించే అణురియాక్టర్‌లో ఏదైనా పొరబాటు చోటు చేసుకుంటే వచ్చే ఫలితాలను ఊహించలేం. కోట్ల సంవత్సరాలుగా చల్లని వెలుగు లిస్తున్న జాబిల్లిని కబళించేందుకు భూమిమీద నుంచి కంసమామలు బయలుదేరుతున్నారంటే అతిశయోక్తి కాదేమో.

# బాలరాజు బాటలో అబ్రహాం..!

మహబూబ్ నగర్, : తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న అలంపూర్ నియోజకవర్గం ఎప్పుడు రాజకీయ మ లుపులో ప్రత్యేకతను చాటుకుం టూనే వస్తుంది. మాజీ ఎమ్మెల్యే అబ్రహం ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ తన అ నుచరవర్గం మాత్రం బిజెపివైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు బిజెపి దక్షిణాది రాష్ట్రాల్లో తన వశం చేసుకోవాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్ళుతు ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే పొత్తులో భాగంగా అధికారంలోకి రాగా తెలంగాణ రాజకీయా ల వైపు పాగా వేయాలని అడుగులు వే స్తుంది. టిఆర్ఎస్ పార్టీలో పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన వారితోపాటు కాంగ్రెస్ లో ఉన్న అసంతృప్తి నాయకులను ఆకర్షించేందుకు పావులను కదుపుతుంది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వ ల బాలరాజు ఇప్పటికే బి ఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలోకి చేరగా గద్వాల జిల్లా అలం పూర్ నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది తన ప్రజా బలాన్ని ఆకర్షించే నేతగా అబ్రహం ఏదిగారు. గత ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నుండి టికెట్ ని ఆశించి తీవ్రంగా శ్రమించిన ఆయనకు విజేయుడు రూపంలో అదృష్టం చేజారింది. నువ్వా నేనా అంటూ ఉద్రిక్త భరితంగా చివరి వరకు టికెట్ వస్తుందని ఆశించిన ఆయనకు చల్లా వెంకట్రామిరెడ్డి ఆశీస్సు లు కోల్పోయి టికెట్టు దగ్గకపోవడంతో ఆ యన భంగపడ్డారు. దీంతో వెంటనే తనని కాదని పార్టీ టికెట్ ఇచ్చిన విజేయుడు ను ఓ డించేందుకు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎ మ్మెల్యే సంపత్ కుమార్ గెలుపు కోసం చే తులు కలిపి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో స్వల్ప మెజా ర్టీతో ఓడిన సంపత్ కుమార్ వద్ద క్రమంగా ప్రత్యక్ష రాజకీయాలకు ఆయన దూరంగా ఉంటున్నారు. క్రమంగా పార్టీ కార్యక్రమాలు సభలు సమావేశంలో హాజరు కావడం లేద ని ప్రచారం లో ఉంది. తన రాజకీయ జీవితంలో తన వారసుడు మమకమై తన వెను క ఉండి చూసుకున్న తన కొడుకును తన రా జకీయ వారసుడిగా ప్రజలకు పరిచయం చే యాలనుకున్న తరుణంలో బి ఆర్ ఎస్ పార్టీ తనకు టికెట్ ఇవ్వకపోవడంతో తన కొడుకు రాజకీయ జీవితం ఎలాగైనా చక్క పెట్టాలన్న ఆలోచనతో బిజెపిలోకి అడుగులు పెట్టేందు కు యోచిస్తున్నట్లు తన సన్నిత వర్గాల ద్వా రా తెలిసింది.ఇప్పటికే బిజెపి ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరిగినట్లు ప్రచార సైతం జోరుగా వినిపిస్తోంది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలోకి అడుగుపెట్టిన వెంటనే సాధ్య అసా ధ్యాలపై పరిస్థితులను అంచనా వేసి ముం దుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టమవుతుంది. పరోపక్క తను పార్టీ మారుతున్నట్లు లీకులు ఇచ్చిన వెంటనే తనను కాంగ్రెస్ పా ర్టీ బుజ్జగిస్తుందా అన్న ఆశతో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. కాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తనకుమారుడికి క్రియాశీల పదవి ఇస్తారని ఆశతో ఉన్నట్టు ప్రచారం జోరుగా వినిపిస్తుంది.

పేదల డాక్టర్‌గా, వివాదరహితుడిగా ఉన్న డాక్టర్ అబ్రహం2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2018లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో అబ్రహం అనుచరులు, అభిమానులు రాజకీయంగా తగిన నిర్ణయం తీసుకోవాలని అబ్రహంపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. పలు మండ లాల నాయకులు మంతనాలు చేస్తుండ డంతో వేచి చూద్దాం అన్న ధోరణిలో మాజీ ఎమ్మెల్యే ఉన్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో నడిగడ్డకు చెందిన బీజేపీ ముఖ్య నేతలు రంగంలోకి దిగి అబ్రహంను బీజేపీలోకి రావలసిందిగా ఆహ్వానించినట్లు తెలుస్తోంది.స్థానిక సంస్థల ఎన్నికల లోపు నిర్ణయం తీసుకోవాలని కొంతమంది సూచిస్తుంటే.. మరి కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత నిర్ణయాలు తీసుకుంటే బా గుంటుంది అని మరి కొంతమంది మాజీ ఎమ్మెల్యేకు సూచిస్తున్నట్లు సమాచారం. మొత్తం పైన డాక్టర్ అబ్రహం భారతీయ జనతా పార్టీలోనే చేరే అవకాశాలు ఉన్నాయని నియోజకవర్గంలో జోరుగా ప్రచారంజరుగుతోంది.

# సేంద్రియ ఎరువులపై అనాసక్తి

## రసాయన వాడకాలతో భూసారానికి ముప్ప

వరంగల్, : సేంద్రీయ ఎరువుల వాడకం పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నా రైతుల్లో అవగాహన కల్పించకపోవడంతో కనీసం నిర్దేశిరచిన లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోతున్నారు. అధికారులు దృష్టి సారించకపోవడంతో కనీస లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గుంతల నిర్మాణం చేపట్టుకుంటే రైతులకు వ్యయం భారం తగ్గడమే కాకుండా సేంద్రీయ ఎరువులను తయారు



చేసుకోవచ్చని అధికారులు అన్నారు. అయితే అధికారులు క్షేత్రస్థాయి లో రైతులకు అవగాహన కల్పించక పోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోవడంతో పాటు రైతులకు ప్రయోజనం లేకుండా పోతుం ది. పంట పొలాల్లో రసాయనిక ఎరువులు తగ్గించాలని ప్రచారం చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉచితంగా రైతులకు ఉపాధి హామీ ద్వారా నిర్మాణాలు చేపడుతున్నా అధికారుల పర్యవేక్షణతోపాటు నిర్లక్ష్యంలో లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం రైతుల ఇళ్లలో నాడేప్ కంపోస్టు గుంతల కింద గుర్రపు నాడల గుంతల నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించినా ఎక్కడా పూర్తి కాకపోవడంతో లక్ష్యం చేరుకోలేక పోతున్నారు. గుంతలను సద్విని యోగం చేసుకుంటే రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా మారనుం ది. సేంద్రీయ ఎరువు తయారీ చేయుటకు రైతుల భూమిలోని చెత్తను, ఇళ్ల పరిసరాల్లోని చెత్తను కంపోస్టు గుంతలో ఒకసారి మూడు వరసలో చెత్తను వేసి చేసుకునేలా సూచనలు చేస్తున్నారు.

గుంత నింపిన తరువాత దానిపై గోనె సంచులు వేసి ప్రతి రోజు ఉ దయం, సాయంత్రం నీళ్లు చల్లుతూ ఉండాలి. ఇలా మూడు, నాలుగు నెలల్లో సేంద్రీయ ఎరువు తయారవుతుంది.

ఇలా ఎరువు తయారీ చేసుకోవడంతో రసాయనిక ఎరువులను తగ్గించడమే కాకుండా భూసారాన్ని పెంచుకుని అధిక దిగుబడులు సాధించుకోవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. కంపోస్టు గుంతల నిర్మాణాలపై ఇప్పటికే అవగాహన కల్పించారు. అయినప్ప టికీ రైతులు ముందుకు రావడంలేదు. మరింత అవగాహన కల్పించి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## అడుగంటిన భూగర్భ నీరు


### వానాకాలంలో నీటి ఇక్కట్లు

అదిలాబాద్, : వర్షాకాలంలో సైతం మంచినీటి కోసం ప్రజలు తిప్పలు పడుతున్నారు. కనీస మౌలిక సదుపాయా లు లేక ఆదిలాబాద్ జిల్లాలోనిపలు గ్రామాల ప్రజలు నేటికీ ఇబ్బంది పడాల్సి న పరిస్థితి నెలకొంది. ఇదే కోవకు చెందింది బజారత్నూర్ మండలంలోని దిగ్నూర్ గ్రామం.వర్షా కాలంలో సైతం గ్రామస్తులు ఇంటింటికి తిరిగి నీళ్లు ఆడుకునే పరిస్థితి నెలకొం దంటే వారి పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్రామంలో మంచినీళ్లు లేవు,

మురికి కాలువలులేవు, చెత్త చెదారం పేరుకుపోయి అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక.. నీటి కోసం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బంది అంతాఇంతా కాదు.వర్షాకా లంలోనే నీటి కోసం ఇంత ఇబ్బంది పడుతుంటే ఇక వేసవికాలంలో గ్రామస్తులు అవస్థలు చెప్పనక్కర్లేదు. గ్రామంలో ఉన్న ఏకైక బోరు సైతం చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకునే నాధుడే లేడు. దిగ్నూర్ గ్రామంలో సరైన రహదారులు మురికి కాలువలు లేక చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం పెద్దజల్లుతోంది. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు లేక వర్షాకాలంలో

పారిశుద్ధ్యం పనులు జరగక ప్రజలు సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. తమ పంచాయితీకి నిధులు లేవు, కొట్టిన బిల్లులు కూడా ఇప్పటి వరకు క్రెడిట్ కాలేదు. మేము మా జేబులో నుండి డబ్బులు పెట్టాము. బోరు, మోటారు, విధి దీపాల కోసం ఇచ్చోడ వెళ్లి షాప్ లల్లో అడిగితే మీ జి.పి బిల్లులు రావు మేము ఉద్దెర ఇవ్వము అని అంటున్నారు. కావున జిపి ఫండ్స్ వస్తేనే గ్రామంలో పనులు చేపట్టగలమని గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక అంటున్నారు.

# ఫసల్‌బీమా యోజనతో రైతులకు అండ




## ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వేళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే దైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించ కున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్ట పోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.

అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. నష్టపోయే వాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

# కొత్తగా సుధార్ మార్ట్ లు

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** ఏపీ ప్రభుత్వంవినూత్న నిర్ణయాలు తీసుకుంటోంది. దాదాపు అన్ని శాఖల పరిధిలో స్వతంత్ర నిర్ణయాలు ఉంటున్నాయి. అందులో భాగంగా జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో సుధార్ మార్టులు ఏర్పాటు అవుతున్నాయి. విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీల జీవితాల్లో మార్పు కోసం జైళ్ల శాఖ వీటిని ఏర్పాటు చేస్తోంది. అక్కడ ఖైదీలు తయారు చేసిన వస్తువులు, కూరగాయలు తక్కువ ధరకి లభిస్తాయి. దుప్పట్లు, బెడ్ షీట్లు, బ్లీచింగ్ పౌడర్, కేకులు, కూరగాయలు వంటివి మార్కెట్ ధర కంటే తక్కువకు అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ మార్టుల ద్వారా లభించే డబ్బును ఖైదీల సంక్షేమానికి ఉపయోగిస్తారు. సుధార్ మార్టుగా పిలిచే.. ఈ దుకాణాల్లో కూరగాయల నుంచి కేకుల వరకు? దుప్పట్ల నుంచి బ్లీచింగ్ పౌడర్ వరకు చాలా తక్కువ ధరకే విక్రయిస్తారు. ఏపీ జైళ్ల శాఖ తీసుకున్న ఈ నిర్ణయం మంచి ఫలితాలు ఇస్తోందివిశాఖలోని సెంట్రల్ జైల్లో ఖైదీల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు జైళ్ల శాఖ అడుగులు వేస్తోంది. శిక్ష పడిన ఖైదీలకు వృత్తి విద్యలో శిక్షణ ఇస్తున్నారు. వారు తయారు చేసిన వస్తువులు, పండించిన కూరగాయలను, పండ్లను, జైలు అవసరాలకు వాడుతున్నారు. మిగిలిన వాటిని సుధార్ మార్ట్ ద్వారా తక్కువ ధరలకు స్థానికులకు అందిస్తున్నారు. ఖైదీలలో మార్పులు తెచ్చేందుకు జైళ్లలో వారితో అనేక రకాల పనులు చేయిస్తుంటారు. స్వయం ఉపాధికి శిక్షణ కూడా ఇస్తుంటారు. ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో వివిధ వస్తువుల తయారీలో ఖైదీలకు శిక్షణ ఇస్తుండడం విశేషం. కంప్యూటర్ శిక్షణతో పాటు వాహనాల మెకానిక్, వెల్డింగ్ వంటి కోర్సుల్లో కూడా శిక్షణ ఇస్తున్నారు. చదువుకోవాలనే వారికి దూరవిద్య ద్వారా పరీక్షలు రాయిస్తున్నారు. శిక్షాకాలం వృధా కాకుండా.. వారి జైలు విడుదల తరువాత కూడా జీవితం సాఫీగా సాగేలా ప్రణాళిక రూపొందించారు విశాఖ సెంట్రల్ జైలు అధికారులు. అయితే ఇప్పటికే జైల్లో శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు కూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకొచ్చేందుకు ఇలా సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళుతున్నారు. అందులో భాగంగానే ఈ సరికొత్త మార్టులు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తాజా కూరగాయలతో పాటు అన్ని రకాల వస్తువులు ఇక్కడ దొరుకుతున్నాయి. దీంతో నగరవాసులు ఎక్కువగా ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. జైళ్ల శాఖ అధికారుల ఆలోచనను అభినందిస్తున్నారు.అయితే ఇక్కడ తాజా కూరగాయలు ఎక్కువగా లభిస్తుండడంతో జనాలు ఎగబడుతున్నారు. పైగా బయట మార్కెట్ ధర కంటే తక్కువగా లభిస్తున్నాయి ఇక్కడ. రసాయనాల ప్రమేయం లేకుండా ఖైదీలు కూరగాయలు పండిస్తుంటారు. అలా వారు పండించిన ఆకుకూరలు, వంగ కాకర, ఆనప, టమోటా, ఆగాకర, దొండకాయ, బెండకాయ, మునగ కాడలు, క్యారెట్, బీట్రూట్, చిక్కుడుకాయ, బీరకాయ, పొట్లకాయ, ముల్లంగి మొదలైన వాటిని విక్రయిస్తున్నారు. అయితే విశాఖ లాంటి నగరంలో రైతు బజార్లు అందుబాటులోకి వచ్చినా అవి చాలడం లేదు. బయట ధర కంటే తక్కువగా ఉండడంతో ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

# శ్రావణమాసంలో పెరిగిన చికెన్, మటన్ ధరలు



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్‌లో శ్రావణమాస శోభ కనిపిస్తోంది.. మహిళలు పూజల్లో, వరలక్ష్మి వ్రతాల్లో బిజీగా ఉ న్నారు. అయితే ఆనవాయితీ ప్రకారం శ్రావణమాసంలో చికెన్ రేట్లు, గుడ్ల రేట్లు తగ్గాలి.. కానీ ఈసారి విచిత్రంగా ధరలు పెరిగాయి. ఏపీలోని పలు జిల్లాల్లో చికెన్ ధరలు గత శ్రావణ మాసంతో పోలిస్తే పెరిగాయట. ఫారం దగ్గర కిలో కోడి మాంసం ధర మాత్రం రూ.220కి చేరింది. రెండు వారాల కిందట ఈ ధర రూ.170 మాత్రమే ఉందంటున్నారు. శ్రావణమాసంలో కోళ్లను మాంసం కోసం అమ్మడంతో గుడ్ల ఉత్పత్తి మరింత తగ్గింది.. ఎండలు ఎక్కువగా ఉ ండటం వల్ల కోళ్లు తక్కువ గుడ్లు పెడుతున్నాయి. శ్రావణ మాసంలో రేట్లు పెరగడానికి.. ఉత్పత్తి తగ్గడానికి తోడు రాష్ట్రంలో శుభకార్యాలు ఉండటమే కారణం అంటున్నారు.ఇక కోడిగుడ్ల విషయానికి వస్తే.. ఫారం దగ్గర గుడ్డు ధర రూ.5.10కి చేరింది. అయితే ఈ నెల మొదట్లో దీని ధర రూ.4.60గా ఉంది అంటున్నారు. ఇక షాపుల విషయానికి వస్తే.. గుడ్డు రూ.6.50 నుంచి రూ.7 వరకు అమ్ముతున్నారు. గుడ్ల ఉత్పత్తి తగ్గడం వల్ల ధరలు పెరిగాయని రైతులు అంటున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండటం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం అంటున్నారు. గుడ్ల ధరలు పెరుగుతుండటంతో రైతులు కోళ్లను అమ్మడానికి ఇష్టపడటం లేదు. తూర్పుగోదావరి జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు గుడ్లు, మాంసం ఎగుమతి అవుతాయి. తగ్గడంతో 80 లక్షల గుడ్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయివీటికి తోడు కోళ్ల పరిశ్రమకు దాణా ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోందట. నెల రోజుల క్రితం రూ.30 ఉన్న సోయా ధర ఇప్పుడు రూ.42 దాటింది అంటున్నారు. మొక్కజొన్న, వరినూక ధరలు కూడా పెరిగాయి.. ఇథనాల్ పరిశ్రమల్లో వీటి వాడకం పెరగడంతో ఈ పరిస్థితి వచ్చింది అంటున్నారు. కోళ్లు, చేపలు, పశువుల దాణా ధరలు పెరిగాయి.. మొక్కజొన్న, వరి ధాన్యం ఎగుమతి అవుతాయనే వార్తలు పరిశ్రమను కలవరపెడుతున్నాయట. మొత్తం మీద శ్రాణ మాసంలో ఏపీలో చికెన్, గుడ్ల ధరలు పెరగడం ఆసక్తికరంగా మారింది.

## నల్లబెల్లం పట్టిక ను మున్నేరు వాగులో ధ్వంసం చేసిన ఎక్సైజ్ -పోలీస్ అధికారులు

**మహబూబాబాద్,తెలంగాణ దిశ :**మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ మహబూబాబాద్, గూడూరు మరియు పోలీస్ సబ్ డివిజన్ మహబూబాబాద్ పరిధిలో గల పోలీస్ స్టేషన్లలోాదాపు గత సంవత్సరం నుండి నాటు సారాయి తయారీ కొరకు రవాణా చేస్తూ పట్టు బడినటువంటి (500) క్వింటా ళ్ల నల్ల బెల్లం మరియు (50) క్వింటాళ్ల పటిక ను వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు ఆదేశాల మేరకు మహబూబా బాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆధ్వర్యం లో మహబూబాబాద్ మున్సిపాలిటీ సమీపంలో గల మున్నేరు వాగు ప్రవాహంలో మరియు బయ్యారం, డోర్నకల్ మండలాలలో ప్రవహిస్తున్నటువంటి మున్నేరు వాగులో అట్టి నల్ల బెల్లం మరియు పటికను పారవేసి ధ్వంసం చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు , మహబూబాబాద్ రూరల్ సిఐ, డోర్నకల్ సీఐ, బయ్యారం-గార్ల సీఐలు, ఎస్సైలు మరియు మహబూబాబాద్, గూడూరు ఎక్సైజ్ సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సినిమా..

## రూ.7.60 కోట్ల బకాయిలు.. వేలానికి నటుడు జయం రవి ఇల్లు




ప్రముఖ తమిళ నటుడు జయం రవి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఇంజంబాకంలో నివసిస్తున్న ఆయన ఇంటిని ఓ ప్రైవేట్ బ్యాంకు వేలం వేయడానికి సిద్ధమైంది. తీసుకున్న రుణానికి సంబంధించిన వాయిదాలు చెల్లించకపోవడంతో, బ్యాంకు అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులు అంటించారు. ఈ ఘటన కోలీవుడ్‌లో సంచలనంగా మారింది. ఈ ఇంటి కోసం జయం రవి (అసలు పేరు రవి మోహన్) ఓ ప్రైవేటు బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో రుణం తీసుకున్నాడు. అయితే నెలవారీ వాయిదాలను సకాలంలో చెల్లించడంలో విఫలమయ్యాడు. దీంతో బకాయిలు రూ. 7.60 కోట్లకు పైగా పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టం చేసింది. బకాయిలు చెల్లించాలని గతంలో ఎన్నోసార్లు గుర్తుచేశామని, అయినా ఆయన నుంచి స్పందన రాకపోవడంతోనే ఈ చర్యలు తీసుకున్నామని బ్యాంకు వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. జయంరవి మరో వివాదంలో కూడా చిక్కుకున్నారు. 'టచ్‌గోల్డ్ యూనివర్సల్' అనేనిర్మాణ సంస్థ ఆయనపై తీవ్ర ఆరోపణలు చేస్తోంది. తమ సంస్థలో రెండు సినిమాలు చేసేందుకు గాను ఆయన రూ.6 కోట్లు అడ్వాన్స్‌గా తీసుకున్నారని, కానీ ఆ చిత్రాల్లో నటించకుండా ఇతర ప్రాజెక్టులకు వెళ్లిపోయారని ఆ సంస్థ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో నటుడి ఇంటిని జప్తు చేయాలని సదరు నిర్మాణ సంస్థ కూడా కోరినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఒకేసారి బ్యాంకు, నిర్మాణ సంస్థల నుంచి ఒత్తిడి ఎదుర్కోవడంతో జయం రవి తీవ్ర సంక్షోభంలో ఉన్నట్లు స్పష్టమవుతోంది.

## సమంత ధరించిన లగ్జరీ వాచ్ చూశారా..



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు.

## రిచర్డ్ రిషి నటించిన 'ద్రౌపది 2' చిత్రీకరణ పూర్తి



జి.ఎం. ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి నేతాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద చోళ చక్రవర్తి నిర్మిస్తున్న చిత్రం 'ద్రౌపది 2'. తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంగా రాబోతోన్న ఈ ప్రాజెక్ట్‌కి మోహన్.జి దర్శకత్వం వహించారు. ఈ మూవీలో రిచర్డ్ రిషి ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన షూటింగ్ నేటి(సెప్టెంబర్ 23)తో ముగిసింది. ఈ మేరకు దర్శక, నిర్మాతలు సినిమా గురించి కొన్ని విశేషాల్ని పంచుకున్నారు. దర్శకుడు మోహన్.జి మాట్లాడుతూ .. 'దర్శకుడు ఎంత జాగ్రత్తగా ప్లాన్ చేసినా, చివరికి నిర్మాత సపోర్ట్, మద్దతుతోనే షూటింగ్‌ను పూర్తి చేయగలం. చిత్రీకరణమైన సమయంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా కూడా నిర్మాత చోళ చక్రవర్తి ఇచ్చిన సపోర్ట్‌తోనే చిత్రీకరణను పూర్తి చేయగలిగాను. ఆయనకు ఇది తొలి ప్రాజెక్ట్ అయినప్పటికీ, సినిమా పట్ల ఆయనకున్న ప్యాషన్, ఇష్టం, అనుభవం, కళ, విజన్ వల్లే ఇంత గ్రాండ్‌గా చిత్రీకరించగలిగాం. సృజనాత్మక స్వేచ్ఛను ఇవ్వడంతో ఈ మూవీని అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కించానని అనుకుంటున్నాను' అని అన్నారు.నిర్మాత చోళ చక్రవర్తి మాట్లాడుతూ ..

"దర్శకుడు మోహన్. జి గారితో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఆయన సినిమాను తెరకెక్కించిన తీరు నన్ను బాగా ఆకట్టుకుంది. షూటింగ్ అనుకున్న దానికంటే ముందే పూర్తయింది. నిర్మాతగా నాకు ఉండే ఎన్నో అనుమానాల్ని ఆయన నివృత్తి చేసిన విధానం నాకు నచ్చింది. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్‌గా నిలిచిన మోహన్ గారికి ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన సపోర్ట్ వల్లే ఈ తరహాలో మరిన్ని చిత్రాలను నిర్మించాలనే నా సంకల్పాన్ని బలోపేతం చేసింది' అని అన్నారు.ఈ చిత్రంలో రక్షణ ఇందుసుదన్ కథానాయికగా నటించారు. నట్టి నటరాజ్, వై.జి. మహేంద్రన్, నాడోడిగల్ బరణి, శరవణ సుబ్బయ్య, వేల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరంగ్, దివి, దేవయాని శర్మ, అరుణోదయన్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ చిత్రానికి మాటల్ని పద్మ చంద్రశేఖర్, మోహన్ జి రాశారు. గిబ్రాన్ వైబోధ సంగీతాన్ని సమకూర్చారు. ఈ మూవీకి సినిమాటోగ్రఫీ: ఫిలిప్ ఆర్. సుందర్, కొరియోగ్రఫీ: థానికా టోనీ, స్టంట్ కోఆర్డినేషన్: యాక్షన్ సంతోష్, ఎడిటింగ్: దేవరాజ్, ఆర్ట్ డైరెక్షన్: కమల్నాథన్. 'ద్రౌపది 2' చిత్రంలో.. ప్రేక్షకులను 14వ శతాబ్దంలోకి తీసుకు వెళ్లి, ఆనాటి దక్షిణ భారతదేశ వైభవాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపించబోతోన్నారు. అద్భుతమైన కథ, విజువల్స్, తారాగణంతో కూడిన చిత్రాన్ని ఆడియన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతున్నాయి. డిసెంబర్‌లో నెలలో మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్లు ప్లాన్ చేస్తున్నారు. నటీనటులు : రిచర్డ్ రిషి, రక్షణ ఇందుసుదన్, నట్టి నటరాజ్, వై.జి. మహేంద్రన్, నాడోడిగల్ బరణి, శరవణ సుబ్బయ్య, వేల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరంగ్, దివి, దేవయాని శర్మ, అరుణోదయన్ తదితరులు

## ఏటీఎం నుంచి పీఎఫ్ విత్‌డ్రా: ముహూర్తం ఫిక్స్!



ఈపీఎఫ్ఓ డబ్బును ఏటీఎం నుంచి తీసుకోవడానికి కావలసిన ఏర్పాట్లు జరుగుతున్నట్లు.. కేంద్ర కార్మిక %ఒ% ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవీయ ఈ ఏడాది ప్రారంభంలోనే పేర్కొన్నారు. ఇది జూన్ నుంచి అమలులోకి రానున్నట్లు గతంలో కొన్ని వార్తలు వినిపించినప్పటికీ.. ఈ సౌకర్యం 2026 జనవరికి అందుబాటులో వచ్చే అవకాశం ఉంది. ఈపీఎఫ్ఓ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ , వచ్చే నెల మొదటి అర్ధభాగంలో ఒక సమావేశం ఏర్పాటు చేయనుంది. ఆ సమావేశంలో దీనికి సంబంధించిన ప్రతిపాదన చేపట్టే అవకాశం ఉంది. ఆ తరువాత ఏటీఎం నుంచి పీఎఫ్ అమౌంట్ విత్‌డ్రా అందుబాటులోకి వస్తుంది. చందాదారులు తమ పీఎఫ్ డబ్బును తీసుకోవడం మరింత సులభతరం చేయడంలో భాగంగానే.. ఈపీఎఫ్ఓ 3.0 కింద ఏటీఎం నుంచి విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పిస్తోంది. ఈ కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి మంత్రిత్వ శాఖ బ్యాంకులతో పాటు ఆర్‌బీఐతో కూడా మాట్లాడినట్లు సమాచారం.ప్రస్తుతం ఈపీఎఫ్ఓ ??కార్పస్ మొత్తం రూ. 28 లక్షల కోట్ల కంటే ఎక్కువ ఉంది. మొత్తం సహకార సభ్యులు దాదాపు 78 మిలియన్లు. అత్యవసర సమయంలో ఉద్యోగులు తమ ఈపీఎఫ్ఓలో కొంత భాగాన్ని తీసుకోవాలంటే.. ఆన్‌లైన్‌లో అప్లై చేసి కొన్ని రోజులు వేచి చూడాల్సి ఉంది. ఇది కొంత ఆలస్యమైనా ప్రక్రియ. ఈ ఆలస్యానికి చెక్ పెట్టడానికే ఏటీఎం నుంచి పీఎఫ్ డబ్బును తీసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

## డిజిటల్ చెల్లింపులకు కొత్త మార్గదర్శకాలు

డిజిటల్ చెల్లింపులకు సంబంధించి టూ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ (2ఎఫ్ఏ) కింద ఎస్ఎంఎస్ ఆధారత ఓటీపీకి అదనంగా మరిన్ని మార్గాలకు ఆర్‌బీఐ అవకాశం కల్పించింది. పాస్‌వర్డ్, ఎస్ఎంఎస్ ఆధారిత ఓటీపీ, పాస్‌ఫ్రేజ్, పిన్, కార్డ్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టోకెన్, ఫింగర్‌ప్రింట్ లేదా ఇతర బయోమెట్రిక్స్ (ఆధార్ ఆధారిత) ఆథెంటికేషన్‌కు వీలు కల్పించింది.వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. 2ఎఫ్ఏ తప్పనిసరి అంటూ, ఇకపైనా ఎస్ఎంఎస్ ఓటీపీని వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది.




## 3 నెలల్లో 11 వేల ఉద్యోగాలు
# తొలగించిన ఐటీ కంపెనీ




ప్రముఖ మల్టీనేషనల్ ఐటీ కంపెనీ యాక్సెంచర్ గత మూడు నెలల్లో 11,000 మందికిపైగా ఉద్యోగులను తగ్గించింది. రానున్న రోజుల్లో మరిన్న కోతలు ఉంటాయని సంకేతాలు ఇచ్చింది. ఏఐ కార్యాచరణకు సరిపోయేలా ఉద్యోగులకు నైపుణ్యాలు పెంచడం సాధ్యపడకపోతే తొలగించడమే ( %శ్రీఖఎ-శీటటం%) మార్గమని త్రైమాసిక ఫలితాల వెల్లడి సందర్భంగా కంపెనీ స్పష్టం చేసింది.తాజాగా జరిగిన ఎర్నింగ్ కాల్ సందర్భంగా యాక్సెంచర్ సీఈవో జూలీ స్వీట్ మాట్లాడుతూ.. కార్యాచరణ అవసరాలను ఏఐ సమూలంగా మార్చేస్తున్న తరుణంలో రీస్కిల్లింగ్ సాధ్యంకాని ఉద్యోగాలను కంపెనీ తొలగిస్తుందన్నారు. అయితే ఖచ్చితంగా సంఖ్య ఎంతన్నది ఆమె స్పష్టం చేయలేదు. యాక్సెంచర్‌లో మూడు నెలల క్రితం మొత్తం 791,000 మంది ఉద్యోగులు ఉండగా ఈ ఆగస్టు చివరి నాటికి ఆ సంఖ్య 779,000 మందికి తగ్గింది. యాక్సెంచర్ ఆదాయం జూన్-ఆగస్టు 2025 త్రైమాసికంలో 17.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. సంవత్సరానికి 7 శాతం పెరుగుదలను నమోదు చేసింది. సెప్టెంబర్-ఆగస్టు ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 2.5 శాతం విదేశీ మారక ద్రవ్య ప్రభావంతో దాని ఆదాయాలను ప్రభావితం చేసిందని తెలిపింది. కొనసాగుతున్న పోర్ట్ ఫోలియో ఆప్టిమైజేషన్ లో భాగంగా, యాక్సెంచర్ కొన్ని నాన్-కోర్ వ్యాపారాల నుండి నిష్క్రమించనున్నట్లు, 865 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఉపసంహరించుకునే ప్రణాళికలను కూడా ప్రకటించింది.

## 'ఉద్యోగ భద్రత ఒక జోక్': రాబర్ట్ కియోసాకి



ఎప్పుడూ బిట్‌కాయిన్, బంగారం వంటి వాటిలో పెట్టుబడి పెట్టాలని చెప్పే.. రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత 'రాబర్ట్ కియోసాకి', ఇప్పుడు ఉద్యోగ భద్రత అనేది ఒక జోక్ అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రభుత్వం మూతపడిందా?, ఉద్యోగాల తొలగింపు ఉంటుందా?, మీరు ఉద్యోగం కోల్పోవడానికి సిద్ధంగా ఉన్నారా?, ఈ మెసేజ్ అర్థమైందా? అంటూనే.. ఉద్యోగ భద్రత ఒక జోక్ అని రాబర్ట్ కియోసాకి పేర్కొన్నారు. ఉద్యోగిగా కాకుండా వ్యవస్థాపకుడిగా మారడం గురించి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. మార్కెట్లో అనుకోని మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయని రాబర్ట్ కియోసాకి హెచ్చరించారు. 1976 నుంచి అమెరికా వివిధ స్థాయిలలో 22 షట్‌డౌన్‌లను ఎదుర్కొంది. 2018లో 34 రోజులు మార్కెట్ అత్యల్ప స్థాయిలో కొనసాగింది. ఆ తర్వాత స్టాక్‌లు, బిట్‌కాయిన్ రెండూ కోలుకోవడం ప్రారంభించాయి. చరిత్ర ప్రకారం.. షట్‌డౌన్‌లు కొన్ని రోజులు మాత్రమే ఉంటాయి. సగటున 2-4 వారాల పాటు ఉంటాయి. ఎలాంటి సమయంలో అయినా.. బిట్‌కాయిన్ బలంగా ఉంటుంది. గత సంవత్సరం మార్చిలో పరిస్థితులు కొంచెం అనిశ్చితంగా కనిపించినప్పుడు, గడువుకు ముందు వారంలో బిట్‌కాయిన్ 16% పెరిగి 62,700 డాలర్ల నుంచి 73600 డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం దీని విలువ ఊహకందని రీతిలో భారీగా పెరిగింది. సొంతంగా వ్యాపారాన్ని ప్రారభించడం లేదా బిట్‌కాయిన్ వంటివాటిలో పెట్టుబడి వంటివి మీకు ఆర్థిక స్వేచ్ఛను ఇస్తుందని కియోసాకి సందేశం చెబుతోంది. దీనిపై పలువురు నెటిజన్లు తమదైన రీతిలో స్పందిస్తున్నారు.

## అనిశ్చితిలోనూ పటిష్టంగా భారత్: నిర్మలా



అంతర్జాతీయంగా అనిశ్చితి వల్ల పలు దేశాలు సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారత్ పటిష్టంగా ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. యువ జనాభా, దేశీయంగా డిమాండ్ మెరుగ్గా ఉండటం, స్థిరమైన ఆర్థిక విధానాలు ఎకానమీ వృద్ధికి దోహదపడుతున్నాయని చెప్పారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 91వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆమె ఈ విషయాలు వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్%-%జూన్ త్రైమాసికంలో భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని, ఎస్అండ్‌పీలాంటి రేటింగ్ ఏజెన్సీలు కూడా దేశ రేటింగ్‌ను పెంచాయని మంత్రి చెప్పారు. భారత్‌పై ప్రపంచానికి గల నమ్మకానికి ఇది నిదర్శనమని వివరించారు. వృద్ధి సాధనలో కీలక పాత్ర పోషించే బ్యాంకులు, కస్టమర్ల నమ్మకాన్ని చూరగొనడం, ఫిర్యాదులను సత్వరం పరిష్కరించడంపై మరింతగా దృష్టి పెట్టాలని సూచించారు.

## సేఫ్టీలో 5 స్టార్ రేటింగ్: క్రాష్ టెస్ట్‌లో ఇన్విక్టో రికార్డ్!

మారుతి సుజుకి ఇన్విక్టో.. భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ (%దీచీజాూా%) పరీక్షలో 5 స్టార్ రేటింగ్ సాధించింది. దీంతో ఈ ఎంపీవీ దేశంలోని అత్యంత సురక్షితమైన కార్ల జాబితాలో ఒకటిగా నిలిచింది.మారుతి ఇన్విక్టో.. వయోజన ప్రయాణీకుల రక్షణలో 32 పాయింట్లకు 30.43 పాయింట్లు స్కోర్ చేయగలిగింది. పిల్లల రక్షణలో 49 పాయింట్లకు 45 పాయింట్లు సాధించింది. ఫ్రంటల్ ఆఫ్‌సెట్ డిఫార్మబుల్ బారియర్ టెస్ట్‌లో 16 పాయింట్లకు 14.43 పాయింట్లు సాధించగా, సైడ్ మూవబుల్ డిఫార్మబుల్ బారియర్ టెస్ట్‌లో 16 పాయింట్లు పరిపూర్ణ స్కోరు లభించింది. ఇలా మొత్తం మీద సేఫ్టీలో 5 స్టార్ రేటింగ్ సొంతం చేసుకుంది.భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ పరీక్షకు ఉపయోగించిన కారు.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215